నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 16 మార్చి 2024 13 పేజీలు



# కరీంనగర్ జిల్లాను అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలుపుతాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- మెడికల్ కాలేజీను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం
- అన్ని వసతులు కల్పిస్తాం
- మెడికల్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన 2లో



## ట్రాఫిక్ సిగ్నల్‌కు అడ్డుగా ప్రకటన బోర్డు

- వాహనదారులకు ఇబ్బందులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్‌కు అడ్డుగా నగర పాలక సంస్థ ప్రకటన బోర్డు ఏర్పాటు చేయడంతో వాహన దారులకు సిగ్నల్ సరిగా కనబడక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీస్ వారు దీనిని పరిశీలించి సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.



## పది పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షల నిర్వహణ
- కలెక్టర్ ముజామిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పది పరీక్షలను కట్టుదిట్టంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి మాధవితో కలిసి సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12: 30 నిమిషాల వరకు జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని రకాల (మిగతా 2లో)

## మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు
- అంతర్ రాష్ట్ర, జిల్లా సరిహద్దు పోలీసు అధికారుల సమావేశం

**సూర్య గోదావరిఖని**

మావోయిస్టుల కదిలికలపై నిఘా పెంచాలని, క్షేత్రస్థాయిలో మరింత అప్ర మత్తంగా ఉండి ఇరు రాష్ట్రాల, సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వ యంతో పనిచేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా చూడా లని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఈ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ ఎస్.టి. పి.పిలో మహారాష్ట్ర, సరిహద్దు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మావోయి స్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో (మిగతా 2లో)



## కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల

# డెడ్ లైన్ ముగిసింది

- 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదు.
- గ్యాస్ సబ్సిడీ, 2 వందల యూనిట్ల ఉచిత కరెంట్ అమలులోనూ కోత పెడతారా?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



**సూర్య ఇల్లంతకుంట**

'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తా మని ఇచ్చిన గడువు శుక్రవారంతో ముగిసింది. వాటిని అమలు చేయకుండా చేతులెత్తేసింది. ఎన్నికల హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసింది. ఎందుకు అమలు చేయలేదో తెలం గాణ ప్రజలకు సమాధానం చెప్పి తీరాలి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "వంద రోజుల్లోనే మహిళలకు ప్రతినెలా రూ.2500 లు ఇస్తామని మోసం చేశారని ,రైతు భరోసా కింద (మిగతా 2లో)



# కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుపుతాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో ఎమ్మెల్యేల సహకారంతో అగ్రభాగాన నిలుపుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎనిమిది మంది ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. గతంలో జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని తాను పోరాటం చేశానని పేర్కొన్నారు. అనంతరం సర్కారు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిందని చెప్పారు. రాజకీయాల కతీతంగా మెడికల్ కాలేజ్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని రకాల వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్య వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని పేర్కొన్నారు. విద్యాపరంగా కరీం నగర్ జిల్లాను ముందుంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్మన్ రుద్ర రాజు, ఎంపీపీ పిల్లి శ్రీలత, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం**

కొత్తపల్లి మండలం ఖాజీపూర్ (సాయి నగర్)లో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను మంత్రికి విన్నవించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పంటలకు విద్యుత్తును అంతరాయం లేకుండా అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీఓ కే మహేశ్వర్, ఎంపీపీ పిల్లి శ్రీలత, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా

**(మొదటి పేజి తరువాయి)**

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం ఒకరినొకరు చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరం అవుతుందని, ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని, సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకోవాలంటూ సంబంధిత అధికారులతో చర్చించి సీపీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం తో పాటు మద్యం, డబ్బు ఇతర అక్రమాలు జరిగే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలతో పాటు, సరిహద్దు మార్గాల ద్వారా అక్రమ మద్యం, మహారాష్ట్ర దేశీదారు, గంజాయి మొదలైన వాటి రవాణా నియంత్రించడం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రల, జిల్లాల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్ బిడబ్ల్యు వారెంట్స్ ల విషయంలో రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా సమర్థవంతంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని కోరారు. ఆన్ లైన్ జూమ్ మీటింగ్ ద్వారా కొందరు అధికారులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో మహారాష్ట్ర గడ్చిరోలి ఎస్పీ నీలోత్పాల్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, సరిహద్దు రాష్ట్ర, జిల్లాల పోలీస్ అధికారులు యతీష్ దేశ్‌ముఖ్, ఎం.రమేష్, వైభవ్ బ్యాంకర్, ఎన్.భుజంగ రావు, ఆర్.ప్రభాకర్ రావు, చంద్రకాంత్, జి.దయానంద్, సందేశ్ నాయక్, ఎ.గంగా రెడ్డి, ఎ.కరుణాకర్, రామగుండం స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్లు, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ తోపాటు సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల డెడ్ లైన్ ముగిసింది

**(మొదటి పేజి తరువాయి)**

రైతులకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని,వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇయ్యలేదు. వృద్ధులు, వితంతవులకు చేయూత కింద రూ.4 వేలు ఇస్తామని మోసం చేశారు.మరి మీకెందుకు ఓటేయాలి"అని ప్రశ్నించారు.శుక్రవారం ప్రజాహిత యాత్రలో భాగంగా ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన బండి సంజయ్ మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పెద్ద లింగాపూర్ చెరువు నిండుతుంది నీళ్ళు ఎటు పోతుందో అర్థం కావట్లే, పంటలు ఎండిపోతున్నాయి సాగు నీరు గురించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పంట మద్దతు ధర మోదీ ప్రభుత్వం వచ్చాకా పెరిగిందన్నారు. యూరియా బ్యాగు అసలు ధర రూ.2500లు. అయితే సబ్సిడీ మీద మీకు 25%శ% రూపాయలకే మోదీ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ఎకరానికి 20 వేల రూపాయలు వరకు సహాయం చేస్తున్నారని,మోదీ ప్రధాని కాకుంటే రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది. ఒక్కో రైతు మీద 20 వేల రూపాయలు అదనపు భారం పడుతుంది. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు.ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేయడం బాధాకరమన్నారు. మీ పిల్లల కోసం, ఉద్యోగాల కోసం మేము కొట్లాడినం. కాంగ్రెస్ వాళ్లు కొట్లాడకపోయినా మీరు మాత్రం కాంగ్రెస్ కి ఓటు వేయడం న్యాయమా?. ఎంపిగా గెలిపిస్తే1600 కి. మీ. లు పాదయాత్ర చేసిన నాపై 100 కేసులు ఉన్నాయని,ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. నేటికీ 100 రోజులు పూర్తైంది. మరి



హామీలు మాత్రం అమలు కాలేదు గ్యారంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. వంద రోజుల్లో ఎందుకు 6 గ్యారంటీలను అమలు చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు.ఎందుకు కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు? కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న పెన్షన్ పెంచలే, ఇందిరమ్మ ఇళ్లు రాలే, మహిళలకు 2500 రూపాయలు ఎందుకి వ్వలేదు?. గ్యాస్ కనెక్షన్ అందరికీ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పింది. అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే అన్నారు. ఇప్పుడు మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉంటేనే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర నిధులు గురించి చెబుతున్నా. తప్పయితే నాపై కేసు పెట్టండి.గ్రామాల అభివృద్ధి కోసం మోడి ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తుంది. ఈరోజు కూడా సీఆర్ఎఫ్ కింద రాష్ట్రానికి రోడ్ల నిర్మాణం కోసం రూ.850 కోట్లు విడుదల చేసింది. గత ప్రభుత్వం సహకరించకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే నిధులొస్తాయనడానికి సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలే నిదర్శనం. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర నిధుల ఇస్తే ఇక్కడి ప్రభుత్వాలు మళ్లించి ప్రజలకి లబ్ది జరగకుండా అడ్డుకుంటున్నాయి. ఇండ్ల కోసం 3 వేల కోట్లు ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. ఇల్లు లేని వారికి లబ్ది జరగాలంటే 3 లక్షల కోట్లు అవసరమవుతాయి. 3 వేల కోట్లు మాత్రమే రిలీజ్ చేస్తే ఎట్లా? ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇండ్ల స్థలం కేటాయించనేలేదు. 500 రూ. లు సిలిండర్ కోసం నిబంధనలు పేరు చెప్పి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిధులు రావాలంటే ఢిల్లీలో మోదీ ప్రభుత్వం రావాలి.కరీంనగర్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తేనే మీకు మేలు జరుగుతుంది. కాళేశ్వరం పేరు చెప్పి కేసీఆర్ లక్ష కోట్లు దొబ్బిండు.గొర్రెల స్కీమ్ పేరిట 500 కోట్ల రూపాయలు దొబ్బారు. కరీంనగర్ లో గడ్డి చెక్కామని 10 లక్షలు రూపాయలు బీఆర్ఎస్ నేతలు దొబ్బారు. రాముడు గుడి కడతారని ఎప్పుడైనా అనుకున్నారా రాముడి గుడి నిర్మాణం గురించి మీ తరతరాలు చెప్పుకుంటారన్నారు. తోలుత రేపాక లో బండి సంజయ్ కుమార్ కు మండల బిజెపి అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలు భారీ సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు.

## పది పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**(మొదటి పేజి తరువాయి)**

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 45 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని 7728 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతించబడదని ఈ నిబంధన విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులకు సైతం వర్తిస్తుందని తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్ లను వెబ్ సైట్ bse.telangana.gov.in లో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులతో వైద్య బృందం అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఎక్కడా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల సమీపంలో గల జిరాక్స్ షాపులను పరీక్షా సమయంలో మూసివేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం సృష్టించాలి

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**- వ్యవసాయ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వ్యవసాయ రంగ పితామహుడు స్వామినాథన్ స్ఫూర్తితో విద్యార్థులు మంచిగా చదువుకొని వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ మండలం ముగ్దుంపూర్ గ్రామంలో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వ్యవసాయ బాలికల డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వామినాథన్ ను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ రంగంలో రైతులు మరింత ముందుకు వెళ్లాలని సూచించారు. వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు మంచిగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు. అందరూ వ్యవసాయం వైపు చూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ రంగంలో ఆర్థికంగా మరింత ఎదగాలని, రైతే దేశానికి వెన్నెముక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ సైదులు, ఆర్డీఓ కే మహేశ్వర్, బీసీడీవో డిడి అనిల్ ప్రకాష్, ఎంపీటీసీ పుష్ప, అధికారులు అంజలి, పుష్ప, నరసింహారెడ్డి, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు హక్కులు బాధ్యతలు తెలుసుకోవాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వినియోగదారులు తమ హక్కులతో పాటు బాధ్యతలను తెలిసి ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక కాలంలో నూతనంగా ఏర్పడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి సమర్థవంతంగా, జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాంకు, వ్యక్తిగత వివరాలను, ఓటిపి లను ఎవరికి షేర్ చేయకూడదని, ఇలా చేయడం వల్ల ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్, మోసపూరితమైన చర్యలు, కేసులు అత్యధికంగా నమోదు అవుతున్నాయని అన్నారు.మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు.ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ, 2019 వినియోగదారులచట్టం ప్రకారం సీ.సీ.పీ.ఏ. (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ), సి.డి.ఆర్.సి (కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమిషన్)లు వినియోగదారులకు హాని, నష్టం జరిగినప్పుడు రక్షణ, చట్టబద్ధత కలిగిస్తాయని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, డివైఎస్.ఓ.సురేష్, ఆర్.డి.వో.రంగారావు, ఎల్.డి.ఎం. వెంకటేష్, వివిధ శాఖల జిల్లాఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం కన్నా నిర్లక్ష్యమే చదువుకు అడ్డంకి....!

**- విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి - వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

చదువుకు పేదరికం అడ్డు కాదని, పేదరికం కన్నా మన నిర్లక్ష్యమే చదువును దెబ్బతీస్తుందని, పేద విద్యార్థులు చదువుకోడానికి ముందుకు వస్తే సహకరించడానికి మేము ఉన్నామని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల బాగుకోసం పరీక్ష సామాగ్రి ఇవ్వడానికి ముందుకు వచ్చిన సింగాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు సరిత - జైపాల్ రెడ్డి ల దానగుణం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద పిల్లలకు చేయూత అందించడానికి ముందుకు వచ్చిన వారిని అందరూ ప్రశంసించాలని అన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కుటుంబానికి,



పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన సూచించారు. అన్నివేళలా విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున అదనపు గదుల నిర్మాణం కొరకు నిధులు కూడా మంజూరు చేస్తామని, పాఠశాలకు ఎలాంటి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. మేలైన మంచినీరు తాగడానికి పిల్లలకు త్వరలోనే వాటర్ ప్యూరిఫైయర్ అందజేస్తామని ఆయన అన్నారు. అనంతరం హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 10/10 మార్కులు సాధిస్తే తన వంతుగా ప్రోత్సాహం బహుమతి కింద 5116 రూపాయలు ప్రతి విద్యార్థికి అందజేస్తానని అన్నారు. అనంతరం జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుతారని, వారికి మిగతా వారి కన్నా చిన్నచూపు ఉండకుండా ఉండేందుకు ప్రోత్సాహంగా పరీక్ష సామాగ్రిని ఉడత భక్తిగా అందిస్తున్నామని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి పిల్లలందరికీ ఈ సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బొరగాల తిరుమల, సమ్మి రెడ్డి, జయన్న ఫౌండేషన్ పరీక్ష ప్యాడ్ల దాత ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత, రిటైర్డ్ హెడ్ మాస్టర్ వి. రత్న%శీ%, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, యేముల పుష్పలత, కొల్లూరి కిరణ్, కాజీపేట శ్రీనివాస్, రాములు, స్వామి రావు, శ్రీనివాస్, ఆసియా, అర్చన, ఏ. అవస్తి, మాధవి లత, కందుకూరి శోభారాణి, నంద, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్డు లో బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ 90 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డె సమ్మయ్య, గిన్నారపు మహేందర్, పల్లె ప్రశాంత్ గౌడ్, మంద సమ్మయ్య, నేతలు కుమార్, రామ్ శ్రీనివాస్, శ్రీకాంత్ ముదిరాజ్, కండే తిరుపతి, కటిక రవీందర్, వేల్పుల రమేష్ యాదవ్, వినోద్, నిఖిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో యాదవ కురుమ కార్పొరేషన్ల ఏర్పాటు హర్షణీయం

**- చిన్నాల ఐలయ్య యాదవ్**

**సూర్య, వీణవంక**



కార్పొరేషన్ ఏర్పాటుతో యాదవ కురుమల సమస్యలు పరిష్కారం అవుతాయని, కార్పొరేషన్ ల ఏర్పాటు హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం నాయకులు చిన్నాల ఐలయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ కురుమల సమస్యలు పరిష్కారం కోసం యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత పాలకులు యాదవులను, కురుమలను పట్టించుకున్న పాపానా పోలేదని, ఇప్పుడు వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం నిరంతరం యాదవ కురుమల సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్పొరేషన్ కు కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కేబినెట్ కు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి యాదవ కురుమలు అండగా ఉంటారని పేర్కొన్నారు.

## చంద్రపూర్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా తెలంగాణ వాసి

**సూర్య, వీణవంక**



మహారాష్ట్రలోని చంద్రపూర్ లోక్ సభ బిజెపి అభ్యర్థిగా తెలంగాణ వాసి, బల్లార్ పూర్ ఎమ్మెల్యే, మంత్రి సుధీర్ మునగంటి వార్ పేరును ఆ పార్టీ అధిష్టానం ప్రకటించిందని సమ్మక్క - సారలమ్మ దేవస్థానం చైర్మన్ వ్యవస్థాపకుడు జయరాజ్ కండె తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతీయ జనతా పార్టీ నుండి ఎంపీ టికెట్ దొరకడంతో చంద్రపూర్ యువత, తెలుగు ప్రజలు ఎంతో వర్షం వ్యక్తం చేస్తున్నారని, కాగా సుధీర్ ముని గంటి వార్ సమ్మక్క - సారలమ్మ అమ్మవార్ల జాతరకు అన్ని విధ ములుగా సహకరించినందుకు సమ్మక్క - సారలమ్మ ఆశీర్వాదంతో ఎంపీ టికెట్ బిజెపి అధిష్టానము టికెట్ డిక్లేర్ చేయడం జరిగిందని తెలిపారు. కావున చంద్రపూర్ యువత మాల్ జిల్లాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ సుధీర్ మునిగంటి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నంకు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కుమ్మర్లకు కార్పొరేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసి కుమ్మర వృత్తి దారుల జీవితాలలో ఆర్థిక వెలుగులు నింపాలని ...స్వాతంత్ర్య తొలి నాటి నుండి కుమ్మర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ కోశాధికారి నమిలికొండ? ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కేబినెట్ 16 కులాలకు కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం.అలాగే తెలంగాణ రాష్ట్రంలో 14 లక్షల జనాభా వుండి 8 లక్షల ఓటర్లు వున్న కుమ్మర కులస్థులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవడం కుమర్ల దురదృష్టం అని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చొరవ తీసుకొని కుమ్మర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాంపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ల ఏర్పాటు తో సువర్ణాధ్యాయం

**సూర్య జమ్మికుంట**



రాష్ట్రంలో ఆర్థిక సమానత్వం కార్పొరేషన్ల ఎర్పాటు తోనే సాధ్యం.అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపు ఆరు గ్యారంటీల పథకాలతో పాటు అన్నీ కులాలకు కార్పొరేషన్ల ఎర్పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల అద్రుష్టంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కసుబోజల వెంకన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేషన్ల ఎర్పాటు తో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయానికి తెరలేపారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సమగ్ర సర్వే చేపట్టి దానికి అనుగుణంగా కనీసం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్నీ గద్దె దింపిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను ద్రుష్టిలో పెట్టుకొని కార్పొరేషన్లను ఎర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుద్దిళ్ళ శ్రీదర్ బాబు పొన్నం ప్రభాకర్ , హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వోడితెల ప్రణవ్ బాబు కు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో [24]7 ఎఐ కంపెనీ జాబ్ మేళా

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ పి.జి. కళాశాలలో శుక్రవారం టాస్క్ ఆధ్వర్యంలో [24]7.ఎఐ కంపెనీ జాబ్ మేళా నిర్వహించారు, ఈ జాబ్ మేళాలో సుమారు 322 మంది హజరు కాగా, ఇందులో 58 మంది విద్యార్థినులు చాట్ ప్రాసెస్,వాయిస్ ప్రాసెస్ గా ఎంపికైయ్యారని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు.డిగ్రీ విద్యాబోధనతో పాటు పోటీ పరీక్షలకు కావలసిన భాషా నైపుణ్యం, అర్థమెటిక్, రీజనింగ్, వరల్ ఎబిలిటీ వర్ణనాలిటీ డెవలప్మెంట్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తూ వివిద దేశీయ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ సంధర్భంగా ఎంకైనా విద్యార్థినులను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్రెడ్డి పుష్ప గుచ్చలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ జిల్లా సమన్వయకర్త ఎ. గంగాప్రసాద్. హెచ్.ఆర్. మేనేజర్ నరేందర్, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, టి.పి.ఓ డా. బి. విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన అవసరం

**- లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త డా. కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి - విద్యార్థులను ప్రేరేపించిన అల్ఫోర్స్ "ప్రేరణ"**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించడం చాలా స్ఫూర్తిదాయకమని... విజయాలను నమోదు చేయవచ్చుని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త డా. కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక దేశారాజ్పల్లిలోని ఒక ప్రైవేటు వేడుకా మందిరంలో విద్యార్థుల కేరింతల మధ్య "ప్రేరణ" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా



హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు పోటీలలో పాల్గొనడానికై తగిన ప్రోత్సహం అందించాలని, అన్ని రకాలుగా వారికి తోడ్పాటును అందించినట్లయితే సంచలన విజయాలను నమోదు. చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు క్రికెట్ రంగాన్ని ఉదాహరణ తీసుకునట్లైతె పలు ప్రఖ్యాత క్రీడాకారులు కృషి చేసి దేశానికి చాలా గొప్పగా చేయూతనిస్తూరని ఉంటున్నారని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా తెలిపిన విషయాలను, చేయాల్సిన పనులను ఎటువంటి ఆలస్యం లేకుండా చేయాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను మాత్రమే సాధన చేయకుండా సమాజంలో వెలువడుతున్న పలు మార్పులను మరియు చోటు చేసుకునట్టువంటి సంచలనాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లి దండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చాలా చక్కటి ప్రణాళికలతో ముందంజలో ఉండాలని



చెప్పారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి నుండి కృషి రత్న అవార్డును గెలుచుకున్న మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "శివ నృత్యం", "దశావతారం", "హిరణ్య సంహారం", "మల్టికలర్ మల్టీడ్యాన్స్" మొదలగు నృత్యాలు చాలా ఆకర్షించాయి. వార్షిక ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించినటువంటి పలు పోటీలలో గెలుపొందిన వారికి అతిథుల చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# జగిత్యాల

శనివారం 16 మార్చి 2024 4


# రాజకీయ పరంగా బీసీలందరూ ఐక్యంగా ఉండాలి

## - ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య మేడిపల్లి**

మండలకేంద్రంలోనీ స్థానిక పీ ఎన్ అర్ గార్డెన్ లో శుక్రవారం రోజు జరిగిన అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనం లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఇటీవలి వంద రోజుల క్రితం తెలంగ ాణలో నియంతృత్వ పాలనకు వ్యతిరేఖంగా నియోజక వర్గం లోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాజకీయంగా ప్రజా పాలన కొనసాగాలని, అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమ వుతుందని బలంగా నమ్మి నియోజక వర్గంలో నా గెలుపు కోసం కృషిచేసిన యాదవ సోదరులను ఎప్పటికీ మర్చిపోలేను అని అన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత గతంలో ఇచ్చిన మాట ప్రకారం చక్కటి సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం,గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఫ్రీ కరెట్,మహాలక్ష్మి పథకం ద్వారా



500రూపాయలకే గ్యాస్ సిలెండర్,రైతు బరోసా వంటి పథకాలను అమలు చేసుకున్నాం. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజశఖరరెడ్డి విద్యార్థు లకు ఫ్రీ రియాంబస్ మెంట్ వంటి పథకాలు నాటినుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ పాలనలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ పాలన అని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత 16కులాలకు కార్పొ రేషన్ లను ఏర్పాటు చేసి కార్పొరేషన్ ల ద్వారా అభివృద్ధికి తోడ్పడు తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులఘనన ద్వారా బీ సీ ల అభివ ృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.రాజకీయ పరంగా బీ సీ లందరూ ఐక్యంగా ఉండి దొరల గడీలను బద్దలు కొట్టాలని పిలుపునిచ్చారు. బీమారం, మేడిపల్లి మండల కేంద్రాలలో యాదవుల సంఘం భవన నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా కృషిచేస్తా అని అన్నారు. ఈ కార్యక్ర ంలో రాష్ట్ర యాదవ ఉపాధ్యక్షుడు రాజేందర్ యాదవ్, రాష్ట్ర యువజన అజ్యక్షుడు రమేష్ యాదవ్, టీ పి సీ సీ అధికార ప్రతినిధి బాస వేణు గోపాల్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముకేష్ యాదవ్, పీ సీ సీ మెంబర్ అంజయ్య, జగి త్యాల జిల్లా ప్రెసి డెంట్ మల్లేష్ యాదవ్,ఎన్ అర్ ఐ సమాజ సేవ కుడు దేవ్ యాదవ్, టీ పి సీ సీ సోషల్ మీడియా మనోజ్ యాదవ్,వేములవాడ నియోజక వర్గం ఇంచార్జీ లక్ష్మి రాజం,జిల్లా యూత్ ప్రెసిడెం ట్ రాజశేఖర్, బీ మారం,మేడిపల్లి మండ లాల ప్రెసి డెంటు లు రెబ్బస్ మల్లయ్య,ఆదే రమేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండ మల్లేశం, కథ లాపుర్ మండల ప్రెసిడెంట్ ఆశన్న,కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి, బీమా రం రెండు మండలాల ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,ె ండు మండలాల యాదవ కులస్తులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేశ్ కు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో గత17 ఏళ్లుగా రక్తదాన సంధాన కర్తగా 4250 మందికి అవసరం ఉన్న పేషెంట్లకు రక్తదాతల ద్వారా రక్తాన్ని ఇప్పించి, పైగా రక్తదాన సంధాన కర్తగా, సామాజిక సేవలు చేస్తున్న కటుకం గణేష్ కు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ ,తెలంగాణ పెన్షనర్స్ జిల్లా సంఘాలు "విశిష్ట రక్తదాన సంధాన కర్త" గా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక అవార్డును అందజేశారు.శుక్రవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,కోరుట్ల డివిజన్ ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీందర్ చేతుల మీదుగా కోరుట్ల నివాసి కటుకం గణేష్ కు "విశిష్ట రక్తదాన సంధానకర్త"గా నేతాజీ స్మారక అవార్డు అందించి ,పట్టు శాలువాలు ,కిరీటధారణ చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 4250 మంది పేషంట్లకు రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయించడాన్ని వారు కొనియాడారు.రక్త దానం పై యువతీయువకుల్లో ఉన్న అపోహలను, అవగాహనతో తొలగించి, రక్త దానం కొరకు కృషి చేసిన విశిష్ట వ్యక్తి అని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర,సీనియర్ సిటీజేన్స్ జిల్లా నాయకులు బొల్లం విజయ్,పి.సి.హన్మంత్ రెడ్డి,వి.ప్రకాష్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,కోశాధికారి లక్ష్మినారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, సాబిత్ అలీ, రాములు,రాజయ్య,భూమయ్య, కల్లూరు సర్పంచ్ వనతడుపుల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, మినీ స్టేడియాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల కోసం జిమ్ ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతి నీ ఆదేశించారు. ఇప్పటికే మహిళా జిం కోసం రూ 5 లక్షలు మంజూరయ్యాయని టెండర్లు కూడా పూర్తి అయి నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పట్టణంలో ముక్తి నిలయం ఏర్పాటు కోసం పలువురు కౌన్సిలర్లు అడగగా ముక్తి నిలయం ఏర్పాటు కోసం సానుకూలంగా స్పందించి త్వరలోనే పట్టణంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా నిర్మించిన గ్రంథాలయంలోకి గ్రంథాలయాన్ని మార్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ పెండెం గణేష్ ,అన్నం అనిల్ ,రహీం, చిన్న విశ్వనాథం ,ఏ ఈ లక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుతో పేద రెడ్డిలకు న్యాయం

**- గడ్డం చంద్రమోహన్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



గత కోన్నేళ్లుగా రెడ్డిల హక్కుల సాధన కోసం వివిధ రూపాల్లో శాంతియు తంగా ఉద్యమాలు చేసిన ఫలితంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని దీంతో పేద రెడ్డిలకు న్యాయం జరుగుతుందని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం మండల అద్యక్షులు మాట్లాడుతూ 2017లో హైదరాబాద్లో నిర్వహించిన రెడ్డి మహా గర్జన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పేద రెడ్డిల్లో సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. రెడ్డిలలో చాలా మంది పేదలున్నారని కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం మూలంగా వారికి ఆర్థిక ఊరట లభిస్తుందన్నారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు కోసం సహకరించిన రాష్ట్ర మంత్రి వర్గానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందల గోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఊటుకూరి మల్లారెడ్డి ,మండల కోశాధికారి పాశం కిషన్ రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు సంధి రెడ్డి లక్ష్మారెడ్డి ,బండ రవీందర్ రెడ్డి ,రేకులపల్లి రవీందర్ రెడ్డి , హిమ్మత్ రావుపేట ఎంపిటిసి డబ్బు జగన్మోహన్ రెడ్డి ,గడ్డం జీవన్ రెడ్డి, ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి, గుజ్జుల సునీల్ రెడ్డి ,బండ లింగారెడ్డి , గోగూరి నాగభూషణ్ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, అనుమండ్ల అజయ్ రెడ్డి, చెన్నాడి తిరుపతి రెడ్డి, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, గోగూరి,రాజశేఖర్ రెడ్డి ,సురగంటి తిరుపతి రెడ్డి, మూలే రాఘవరెడ్డి మండల రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి ఒడ్డెర కాలనిలో సిసి రోడ్డు నిర్మాణానికి ఈజీయస్ నిధుల నుండి రూ.5లక్షలు మంజూరు కాగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మాజీ సర్పంచ్ బోడకుంటి రమేష్, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెల్గటూర్ మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, గంధ్ర శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్ గౌడ్, మేడి మల్లేష్, గుమ్ముల వెంకటేష్, మగ్గిడి సతీష్, కొంధ్రా రవి, తమ్మిశెట్టి అశోక్, తమ్మిశెట్టి శేఖర్, పీల్డ్ అసిస్టెంట్ బాకీ రమేష్, పోతారాజుల శేఖర్, ముద్రకోలా వేణు, ద్యావనపల్లి శ్రీనివాస్, జూపాక ప్రవీణ్, కస్తూరి హరి, పంభాల సతీష్, లకుమల్ల సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్, అర్బన్ మండలం లోని మహిళ సంఘల నాయకురాళు , ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో శు క్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచి మంచి సంక్షేమం పథకాలు ప్రవేశ పెడుతూ ఆదర్శంగా నిలుస్తుందని, ముఖ్యంగా మహిళలకు మంచి మంచి స్కిం లను ప్రవేశ పెడుతూ మా కుటుంబాలకు చేయూతని ఇస్తుందన్నారు. ముఖ్యంగా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు,5.00లక్షల భీమా, మహిళ సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, ఉచిత బస్సు,500 లకే సిలిండర్, ఉచిత 200 యూనిట్ల కరెంటు,ఆరోగ్య శ్రీ,ఇందిరమ్మ ఇండ్లు ఇలా మాకు కల్పించడం వల్ల మా జీవితాల్లో వెలుగును నింపడం చాలా సంతోషంగా ఉందని పలువురు మహిళ నాయకులు అన్నారు. అంతకుముందు మహిళ సంఘ నాయకులు,వి.ఓ.ఏ లు స్థానిక టౌన్ హల్ నుండి తహాశీల్దార్ చిరస్తా వరకు ర్యాలీ తీసి సీఎం రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, సిత, జీవన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తర్వాత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. రూరల్ అధ్యక్షురాలు మారు సత్తవ్వ, అర్బన్ అధ్యక్షురాలు గంగ భవాని, ఏ పి ఎం వి.గంగాధర్, సి.సి.లు గంగారాం, రవీందర్, సాగర్, మరియా, శ్రీనివాస్, వి వో ఏ ల ప్రతినిధులు జల,స్వప్న, రమ అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, వి.ఓ.ఏ.లు,సిబ్బంది హాజరు అయ్యారు.

## ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

**సూర్య -కోరుట్ల**



మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు రెండవ రోజు కూడా మున్సిపల్ అధికారులు ఐస్ క్రీం తయారీ కేంద్రాలు, ఐస్ క్రీం విక్రయ కేంద్రాలను , వాటర్ ప్లాంట్లను తనిఖీ చేశారు. పరిశుభ్రతను, నాణ్యత ప్రమాణాలను పాటించని వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరిగింది. హెటల్స్,,రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి పరిశు భ్రతను పాటించని వారికి జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐస్ క్రీమ్ తయారీ దారులు, హెటల్స్, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వాళ్ళ నాణ్యత ప్రమాణాలను, పరిశుభ్రతను పాటించాలని, వాటర్ ప్లాంట్ యజమానులు ఐ ఎస్ ఐ లైసెన్స్ ను వారం రోజులలోగా తీసుకోవాలని లేనియెడల తెలంగాణ పురపాలకల చట్టం 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలి పారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది రమేష్, రాజు, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ కోసం నిధులు మంజూరు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మండలం ఐలాపుర్ గ్రామంలో కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ ం గ్రామంలో ఓపెన్ జిమ్ కొరకు రూ, 500000 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది అలాగే మండల పరిషత్ నిధుల నుండి ఎంపీపీ తోట. నారాయణ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రహరీగోడ నిర్మాణానికి 300000, అంగన్ వాడి కేంద్రం ప్రహరీగోడ నిర్మాణానికి 200000, డ్రైనేజ్ నిర్మాణానికి 200000 మరియు కిషనరావు పల్లెలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి 200000 నిధులను మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనుల నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ తోట నారాయణ , జడ్పిటిసిదారిషెట్టి. లావణ్య రాజేష్ , వైస్ ఎంపీపీ చీటి. స్వరూప వెంకట్రావు , మాజీ సర్పంచ్ రాధ సందయ్య ఎంపీటీసీ,బొడ. గంగాధర్, స్థానిక బి. అర్. ఎస్ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి.నరేష్, నాయకులు తుక్కరెడ్డి, రాజ నర్సయ్య, అనంతస్వామి, నరేందర్ రెడ్డి, బాబురావు ,మహిపాల్, లక్ష్మి, రఘు, లక్ష్మా రెడ్డి ,వేణు, సత్య నారాయణ, పైడి మడుగు పిఏసిఎస్ చైర్మన్ జగన్ రావు, ఎంపీపీసీమాధురి గోపాల్ , పంచాయతీ కార్యదర్శి నవీన్ , తదితరులు పాల్గొన్నారు.


సూర్య దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 16 మార్చి 2024


## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యసెంటినరీ కాలనీ**

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని టీ.ఎస్.ఎన్.పీ.డీ.సీ.ఎల్ వినియో గదారుల సమస్యల పరిష్కార వేదిక ఫోరం (సీజీఆర్ఎఫ్) చైర్మన్ కే. తిరుమల్ రావు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల కేఎన్ ఫంక్షన్ హాల్ లో శు క్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఫోరం ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై వినియోగదారులతో సదస్సు నిర్వహించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరి ంచాలని వినియోగదారులు వినతి పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి విద్యుత్ వినియో గదారుల సమస్యల పరిష్కార వేదిక ఉందని తెలియజేయడం కోసం సదస్సులు నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ సమస్యలు ఏవె నా ఉంటే వాటి పరిష్కారం కోసం ఈమెయిల్



సీపీసీజీఆర్ఎఫ్ఏటిఎస్ఎన్పిడీసీఎల్.ఇన్ ద్వారా లేదా సెల్ నంబర్లు 9440811299, 83339 23840, 9491307004 కు వాట్సాప్ ద్వారా వినియోగదారులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఇందుకోసం ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గృహ జ్యోతి పథకంలో అర్హులైన 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులు జీరో బిల్లులు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాంటి వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు వెళ్లి అక్కడ ప్రజాపాలన కేంద్రంలో డేటా ఆపరేటర్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయమై వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని మరికొన్నింటికి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పేరు మార్పిడి, ఇంటిపై నుంచి విద్యుత్ వైర్లు తొలిగించాలని, విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, క్యాటగిరి మార్పిడి లాంటి తదితర సమస్యలను పరిష్కరించాలని వినియోగదారులు ఈ సదస్సులో విన్నవించారు. ఈ సమావేశంలో సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎన్. నరేందర్, ఆర్. చరణ్ దాస్, ఏడీ విజయ్ పాల్సింగ్, డీఈ ఈశ్వర్ ప్రసాద్, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, కమాన్పూర్ ఇంచార్జీ ఏఈ రవివర్మ తో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



## ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ, ఎంపీడీవో.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆయా గ్రామాల కార్యద౯ర్శులకు ఉపాధి కూలీలకు అందజేసే ప్రథమ చికిత్స కిట్లను ఎంపీపీ నూనేటి సంపత్ ఎంపీడీవో రామ్మోహన చారి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేసే స్థలంలో వారికి నీడ, మంచినీటి తదితర సౌకర్యాలు కల్పించాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి కూలీలు పనిచేసే స్థలంలో ఎండ వేడిమికి అస్వస్థకు గురైన, అదేవిధంగా ప్రమాదవశాత్తు చిన్నపాటి గాయాల పాలైన సందర్భంలో ప్రథమ చికిత్స కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని తప్పనిసరి వినియోగించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవర్ధన్, ఏపీవో మంజుల, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పదవ తరగతి కీలక మెట్టు.

**- కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థులు పై చదువులు చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పదవ తరగతి ప్రతి విద్యార్థికి కీలక మెట్టు అని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేసి అనంతరం తాహ సిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడంతో పాటు అవగాహన కల్పించుకుని పరీక్షా సమయంలో ఎటువంటి ఒత్తిడి లేకుండా శ్రద్ధగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధిం చాలన్నారు. ఈనెల 18 నుండి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా తల్లిదండ్రులు పరీక్షలు జరిగే రోజుల్లో తమ పిల్లలకు పూర్తిస్థాయిలో సహ కరించాలని, వారిని ఉదయము, సాయంత్రము పాఠ్యాంశాలు చదువుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదల, ప్రణాళికతో చదివితేనే మంచి ఫలితాలు సాధిస్తారని, తమ సందేహాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని పరీక్షా సమయంలో ఎటువంటి ఒత్తిడికి లోను కావద్దన్నారు. మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

## ఓసీపీ-1 ఉపరితల గనిని సందర్శించిన ఆర్ డి జి.ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1 ఉపరితల గనిని శుక్రవారం ఆర్డి మరియు ఎస్టేట్స్ జనరల్ మేనేజర్ ఎస్.డి.ఎం. సుభాని సందర్శించారు. వారు వ్యూ పాయింట్ నుండి నడుస్తున్న పనులను, ఆర్జీ ఉపరితల గని పనులను పరిశీలించారు. భద్రత,నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకుంటున్న చర్యలు, ప్రాణికల వివరాలను ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు, ప్రాజెక్టు అధికారి నలజాల రాధాకృష్ణ లు వివరించారు. వారు మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించుకోవాలని, అందుకు తగిన చర్యలను చేపట్టాలని అన్నారు. వారితో పాటు ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్ ఇతర అధికారులు ఉన్నారు.

## సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

**-జిఎంలు నరేంద్ర, కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని జిఎంలు నరేంద్ర సుధాకర రావు(ఆర్జీ-3), కొప్పుల వెంకటేశ్వర్లు(ఏపీఏ) లు అన్నారు. ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ ఫిట్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 13 మందికి కారుణ్య నియామకాల పత్రాలను శు క్రవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ -3 జీ ఎం నరేంద్ర సుధాకర రావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు, మీ కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి కుర్మా రాజేందర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి.రావు, ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాసరావు, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ గ్రంధి శ్రీనివాస్, డివైపిఎంలు కావూరి మారుతి, గుర్రం శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.





## గోదావరిఖని లేబర్ కార్యాలయం పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

గోదావరిఖని లేబర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ఉన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రామ అధ్యక్షుడు ఎస్కే.షరీఫ్, జనరల్ సెక్రటరీ కుసుమ సురేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ లేబర్ కార్యాలయం పై కొంతమంది పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.ఇప్పుడున్న లేబర్ అధికారి సకాలంలో మా కార్మికులకు లేబర్ కార్డు క్లెయిమ్స్ రూపాయి ఆశించకుండా సకాలంలో అందిస్తున్నారని అన్నారు. ఇంతకు ముందున్న అధికారి ఆఫీస్ కి వెళ్లిన పనులు జరిగేవి కావని, ఇప్పుడున్న అధికారి ఒక ఫోన్ కాల్ తోనే స్పందిస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని ఇతవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, జిల్లా కార్యదర్శి కుమ్మం లక్ష్మీనారాయణ ,వెంగళ రాములు, కోయాడ సంపత్ ,గాదె సారయ్య, రోడ్డ రాములు, రాయమల్లు, సంతోష్, విష్ణువర్ధన్, రోశయ్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి లో అనుక్షణం భద్రతతో పని చేయాలి

**- సేఫ్టీ జీఎం కే.గురవయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ గనులలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భద్రత తో పని చేస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సేఫ్టీ జనరల్ మేనేజర్ కే. గురవయ్య అన్నారు. శుక్రవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ -1 ఉపరితల గనిలో పర్యటించి, నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఉద్యోగులతో వారు మాట్లాడుతూ గనులలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భద్రతతో పని చేస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అంతేకాకుండా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారితో పాటు ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధా కృష్ణ, ఇంఛార్జి మేనేజర్ కే.శ్రీనివాస్, సేఫ్టీ అధికారి కోటయ్య, సర్వే అధికారి డి.వై.శెట్టి తదితరులు ఉన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో మంజూరైన నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు రామగిరి మండల ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల కన్వీనర్ పెర మహేశ్వర్ రావు, గ్రామ ఎంపిటిసి జనగామ బుచ్చి బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ క్రిష్ణ స్వామి, కాంగ్రెస్ నాయకులు గర్రెపెల్లి ప్రవీణ్ గౌడ్, ముస్కుల నరేందర్ రెడ్డి లు భూమి పూజ చేసి కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం సది, ఎన్ఎస్ యు ఐ నాయకుడు ఈగ ప్రశాంత్, మాజీ సర్పంచ్ లు గోపాలరెడ్డి, స్వామి, మాజీ ఉప సర్పంచ్ సమ్మయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రవి, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటర్నల్ కార్మికులకు పై స్థాయి ఉద్యోగ మేళా

## -సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 986 ఇంటర్నల్ పోస్టుల భర్తీ కి పిలుపు..

### -విద్యార్హతలున్న బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు గొప్ప వరం -సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా బదిలీ వర్కర్ లుగా, జనరల్ మజ్దూర్లుగా భూగర్భ గనుల్లో పని చేస్తున్న విద్యావంతులైన యువ కార్మికులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందటానికి సింగరేణి సంస్థ గొప్ప సువర్ణా వకాశాన్ని అందిస్తోంది. వివిధ విభాగాల్లో ఏర్పడిన 986 ఖాళీల భర్తీ కోసం సంస్థలో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లను ఇటీవల జారీ చేసింది. ఈ పోస్టుల్లో 204 అధికార హోదా పోస్టులు కాగా, 782 టెక్నీషియన్ మరియు కార్మిక స్థాయి పోస్టులు ఉన్నాయి. కారుణ్య నియామక ద్వారా ఉద్యోగం పొందిన సుమారు 16 వేల మంది యువకులలో అనేక మందికి భూగర్భ గనుల్లో బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా పనిచేయాల్సి వస్తుంది. గనుల్లో ఉత్పత్తికి సంబంధించిన ఏ పని ఉంటే ఆ పని చేయడానికి ఈ బదిలీ వర్కర్ లను వినియోగిస్తుంటారు. అయితే కొత్తగా ఉద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు, ఇంజనీరింగ్ లో డిగ్రీ, పీజీ చేసినవారు, పాలిటెక్నిక్ డిప్లొమా, ఐటిఐ అర్హతలు గల వారు అధికంగా ఉన్నారు. వారంతా తమ అర్హతలకు తగిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందా అంటూ ఎదురుచూపులు చూస్తు న్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసు కున్న రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 986 పోస్టులను విద్యా అర్హతలు గల బదిలీ వర్కర్లు ఇన్ సర్వీస్ కార్మికులతో నింపాలని ఆదేశించడం జరిగింది. దీనిపై సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరాం కేవలం 20 రోజుల వ్యవధిలోనే రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లు జారీ చేసి సింగరేణి చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండు నోటిఫికేషన్లు విద్యార్హతలు గల కార్మికులకు గొప్ప వరం లాంటిది. ఎంతోకాలంగా ఈ మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నామని, తమకు అర్హత గల ఉద్యోగానికి దరఖాస్తు చేసి పోటీ పరీక్షకు సిద్ధమై ఉద్యోగాలు సాధిస్తామని యువ కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ ప్రకటించిన ఇంటర్నల్ ఉద్యోగాలలో అధికార పోస్టులకి ప్రకటించిన వాటిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ జేఎమ్ఈటీ పోస్టులు 100, జూనియర్ మైనింగ్ ఆఫీసర్ 87 పోస్టులు, జూనియర్ మెకానికల్ పోస్టులు 28 ,జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎలక్ట్రికల్ 21 పోస్టులు ,మైనింగ్ గ్రాడ్యుయేట్ 22 పోస్టులు, అండర్ మేనేజర్ 20 పోస్టులు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 6 పోస్ట్ లు ఉన్నాయి. అలాగే కార్మికుల కేటగిరి నుంచి ఏకంగా 782 పోస్టులు ఉన్నాయి. వీటిలో క్లర్కుల పోస్టులు 360, ఎలక్ట్రీషియన్ ట్రైని 133 పోస్టులు, ఫిట్టర్ ట్రైని 123 పోస్టులు ఇంకా పలు ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయి. పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం ఇప్పటికీ కార్మికుల్ని కోరారు. ఇచ్చిన రెండు నోటిఫికేషన్లలో తగిన అర్హత గల ఉద్యోగాలకు ఇన్ సర్వీస్ కార్మికులు దరఖాస్తులు పెట్టుకోవడం ప్రారంభించారు.



**599 ఎక్సర్నల్ పోస్టుల్లో కూడా అవకాశం :-**

ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ ఎక్సర్నల్ నోటిఫికేషన్ ద్వారా కూడా 599 పోస్టుల భర్తీకి రెండు ప్రకటనలు జారీ చేసింది. వీటిలో మొదటి ప్రకటనలో 272 ఉద్యోగాలు, రెండో ప్రకటనలో 327 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరింది. అయితే ఈ ఎక్సర్నల్ ఉద్యోగాలు కూడా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా అనేకమంది ఇన్ సర్వీసు అభ్యర్థులు ఎక్సర్నల్ పరీక్షల లో కూడా తమ అదృష్టం పరీక్షించుకోవడం కోసం ఉద్యోగానికి దరఖాస్తు చేసి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విధంగా చూస్తే సింగరేణి సంస్థలో పనిచేసే ఇంటర్నల్ అభ్యర్థులకు 1585 ఉద్యోగాల కోసం పోటీపడి అవకాశం లభించిందని పేర్కొనవచ్చు సాధార ణంగా ఇతర కంపెనీలలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున ఇంటర్నల్ అభ్యర్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా అరుదుగా జరుగు తుంటుంది. సింగరేణి చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ వారి ఆదేశం మేరకు పెద్ద ఎత్తున ఖాళీలు గుర్తించి నోటిఫికేషన్లు జారీ చేశామని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం పేర్కొన్నారు. ఉన్నత స్థాయి చదువులు డిగ్రీలు కలిగి ఉన్న ఇన్ సర్వీస్ కార్మికులకు ఇది గొప్ప అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

బోయిన్పల్లి మండల తడగొండ కు చెందిన నాజాబి, షేక్ ఖాసింబి ,నర్సింగాపూర్ కు చేసిన కుతాడి రాజేశ్వరి లబ్ధిదారులకు శుక్రవారం రోజు గంగాధర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం . ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత ,ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ , తడగొండ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణం సుందరయ్య నగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిలుక కృష్ణహరి -సత్తవ్వ కూతురు వర్ష వివాహం సందర్భంగా శుక్రవారం 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యన్నీ అందించి నూతన వధువును ఆశీర్వదించారు.వధువు బంధువులు హర్షం వ్యక్త చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,ఎర్రం మల్లయ్య, బొల్లి అంబాదాస్,కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం,గడ్డం శంకర్,వడ్ల నారాయణ, బంధువులు పాల్గొన్నారు.



## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. స్కూల్ పిల్లల హాస్టల్స్ లో వారి యొక్క అవసరాల నిమిత్తం ఎండాకాలం సందర్భంగా వాటర్ బాటిల్స్ పంపిణి, గవర్నమెంట్ హాస్టల్స్ లో చదువుకునే పిల్లలకు ప్రస్తుతం అన్యువల్ ఎగ్జామ్స్ సందర్భంగా వారి యొక్క అవసరాల నిమిత్తం పరీక్ష పాడ్ పెన్నులు స్కేల్స్ వంటి స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, రూప హానురుప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కారు ఢీకొని వానరం మృతి

### - అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్తులు

**సూర్య, చొప్పదండి**



వానరాన్ని హన్మంతుని ప్రతి రూపంగా భావిస్తుంటాం. అలాంటి వానరం మృతి చెందితే గ్రామస్తులు అంతా కలిసి అంత్యక్రియలు నిర్వపి ంచిన ఘటన చొప్పదండి కొలిమి కుంట గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం కొలివి ంకుంట గ్రామంలో హనుమాన్ దేవాలయం వరంగల్ -రాయపట్నం హైవే పై ఉంది. ఈ దేవాలయం వద్ద ఎప్పుడూ వానరాలు తచ్చాడుతా ఉంటాయి. అయితే శుక్రవారం మధ్యాహ్నం సమయంలో హైవే పై వెళ్తున్న గుర్తు తెలియని కారు ఒకటి వానరాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వానరం అక్కడికక్కడే మృతి చెందింది.విషయం గ్రామస్తులకు తెలియడంతో పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గ్రామస్తులు అందరూ చర్చించుకున్న అనంతరం వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు.



## రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య ధర్మపురి:**

పద్మశాలి కార్పోరేషన్ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు నక్క రాజేందర్, మచ్చ సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, ఉపాధ్యక్షుడు వేముల నరేష్, నాయకులు వేముల రాజేశ్, గుడ్ల రవి, వేముల ప్రభాకర్, శంకర్, వేలగందుల నాగ భూషణం, మామిడాల రవీందర్, వేముల రాజన్న, గాజుల గణేష్, వేలగందుల రవి, పోరండ్ల చంద్రయ్య, కటకం రాజన్న, వేముల మల్లేష్, అయ్యోరి సత్యం, వేముల గోపి, అన్నందాసు తరుణ్, నవీన్, గుర్రం శ్రీనివాస్, మ్యాన అనిల్, పాల్గొన్నారు.

## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో సీఎంకు,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు శుక్రవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బొడ్ల గణేష్, సంఘ సభ్యులు రాగి సుధాకర్, మోటూరి శంకర్,జిడిగె వీరకుమార్, కొండూరి ప్రవీణ్ కుమార్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడ బిడ్డలకు ఆర్థిక భరోసా కల్యాణలక్ష్మి

### -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లికి లక్షా నూటపదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించడం వలన పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని తల్లితండ్రులకు ఆర్థిక భరోసా కల్పించి నట్లవ తుందని అన్నారు.అలాగే పూర్తిస్థాయిలో బాల్యవివాహాల నిర్మూలన కూడా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, తహశీల్దార్ నరేందర్, ఎంపిడివో వేణుగోపాల్ రావు, పలువురు ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షలకు అంగడి ఖరారు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం జరిగే వారసంత (అంగడి) 2024 -25 సంవత్సరానికి గాను బహిరంగ వేలము శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కమిషనర్ ఎండీ ఆయుజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇందుకు గాను 21 మంది డిడి లు సమర్పించారు 17 మంది వేలంపాటకు హాజరయ్యారు ముద్రవేన శంకర్ 40,16,000 కు పాట పాడి 2024-25 సం వారసంతను దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్ రెడ్డి బాస్కర్ సదానందం పలువురు కౌన్సిలర్స్, వేలంపాటదారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ అభిమాతం

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ అభిమాతమని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కులాలు గౌరవంగా తలెత్తుకునేలా వాటికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారన్నారు. కుల, మతాలకతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. బ్యాంకుల జాతీయకరణ, రిజర్వేషన్ల అమలు, ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ కోసం అనేక సంక్షేమ పథకాలు గత కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా తమ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు జాతీయా నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు అనేక సందర్భాల్లో



అనేక హామీలు ఇచ్చారని, ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కంకణ బద్ధులై ఉన్నామని అన్నారు. తాము ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన ప్రజా పాలన కొనసాగిస్తున్నారని మహేందర్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్ల ఏర్పాటు కాగితాలకే పరిమితం కాదన్న కేకే మహేందర్ రెడ్డి, వాటికి నిధులు,నియామకాలు ఉంటాయన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి పెంపొందించే విధంగా పథకాలు రూపొందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నన్న ఆయన, సంక్షేమ పథకాల ద్వారా సామాజిక సాధికారత సాధిస్తామని వెల్లడించారు. ప్రజాసమ్య స్ఫూర్తిని తుంగలో తొక్కిన చరిత్ర గత ప్రభుత్వాలదని, ఇచ్చిన హామీలను నెరవేర్చే చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. బీసీ ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, అందరికీ ఇల్లు లాంటి హామీలు ఇచ్చి, ఏమీ నెరవేర్చకుండా పోయిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన 16 కార్పొరేషన్ ల ద్వారా యువతకు మేలు జరుగుతుందని, ఉపాధి అవకాశాలు రుణాలు పెద్ద ఎత్తున అందుతాయన్నారు. కొంతమంది పిచ్చి వాగుడును కాంగ్రెస్ పార్టీ పట్టించుకోదన్న కేకే, కాంగ్రెస్ పార్టీ తన హామీలు నెర వేరుస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కాజా,కత్తెర దేవదాస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,మ్యాన ప్రసాద్, గోనె ఎల్లప్ప పాల్గొన్నారు.



## మాన్య కాన్షిరాం జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మాన్య కాన్షిరాం 90 జయంతి,ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాజన్న సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన కాన్సిరాం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డి.ఎస్.పి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ డీఎస్పీ అధినేత విశారదన్ మహారాజ్ పై బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నమని అన్నారు. రాజకీయ పరిణతి లేని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గూండా గిరి పోకడలతో తన స్వార్థ పూరిత వ్యక్తిగత ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకొని బహుజన వర్గాలను వంచించారని,ఇది తప్పుడు విధానమని కాన్సీరామ్ ఉద్యమాన్ని నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తున్న డీఎస్పీ అధినేత విశారదన్ మహారాజ్ పై వ్యక్తిగతంగా,కక్షపూరితంగా మాటల దాడి చేసి తన నైతికతను కోల్పోయారని,యుద్ధ ప్రతిపాదికన మీడియా సమక్షంలో వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తన ఓటమి కోసం పనిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు పరమేశ్వరి మహారాణి, అంజి, బాబు, సురేష్, వెంకటేష్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

**సూర్య కోనరావుపేట**



మాన్య శ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో భీమ్ ఆర్మీ ఆధ్వర్యములో కాన్షి రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ మాట్లాడుతూ... మాన్యశ్రీ కాన్షిరాం గారి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలకు అనుగుణంగా బహుజన బిడ్డలు అంత ఏకం అవుతూ ఆయన కన్న కళలల రాజ్యాధికారం సంధించే దిశగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరవెళ్ళి విజయ్, దొబ్బల స్టీవెన్ ,జీవన్, ప్రశాంత్ కృపాకర్, మహేష్ తదితరులు పాల్గోన్నారు.

## సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. ఎండా కాలం మే చివరి వరకు చలివెంద్రము నిర్వహించడం జరుగుతుంది .గ్రా మాల నుండి వచ్చే మహిళా సోదరీ సోదరీమణులు, ప్రజలు వినియోగించుకోగలరు సిపిఎం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, హమాలి కార్మికులు పొత్తూరి నరసయ్య, సుందరగిరి సంజీవ్, మరి ఆటో కార్మికులు, పర్లపల్లి సుమన్, కన్నం సురేష్, రామంచ సురేష్, పర్లపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట లో విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందిన పంబాల భూమయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరి వెంట నాయ కులు బైరగోని రాజేశం, మోయినొద్దిన్ , ముష్కం గంగాధర్, షేక్ రహీమ్, సయ్యద్ షాదుల్, షేక్ యూసుఫ్, తిక్కల తేజ తదితరులు ఉన్నారు.



## కాన్షిరామ్ 90వ జయంతి వేడుకలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాన్షి రామ్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో అధ్యక్షుడు నీరటి భాను ఆధ్వర్యంలో కాన్షీ రామ్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేకులు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిరాటి భాను మాట్లాడుతూ.... బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే నినాదంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులను ఏకం చేసి నాలుగు సార్లు మాయవతిని ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షిరామ్ దేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల అధికారం రావాలంటే ఆది బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ లింగాల సందీప్, సీనియర్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు న్యాలకంటి లక్ష్మీరాజం, అందె శ్రీనివాస్,మండల కార్యదర్శి లు గునుగంటి చిరంజీవి, బొడ్డు కిషన్, అందే ఈశ్వర్, సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డమీది సాయి చంద్, అందె బాబు,గడ్డం నవీన్,అందే గణేష్, దాసరి దేవ చంద్రం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

## అంకితభావంతో పనిచేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులు విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆకాంక్షించారు. విధి నిర్వహణలో చనిపోయిన ఇద్దరు వీఆర్ఓల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో శుక్రవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఆర్. సరస్వతి, టీ. శివ ఉన్నారు. ఇక్కడ కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆసాముల దీక్షకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో వస్త్ర వ్యాపార పరిశ్రమ ఆసాములు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 12వ రోజుకు చేరాయి. వీరి దీక్షలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ , గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సమైక్యాంధ్ర రాష్ట్రంలో సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొని కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారని ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా నాడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు దాదాపు 50 లక్షల రూపాయలతో పద్మశాలి సంక్షేమ ట్రస్టును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేనేత పవర్ లూమ్ కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని నాటి మంత్రి కేటీఆర్ నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళగానే వారు వెంటనే స్పందించి సిరిసిల్లలోని వస్త్ర వ్యాపారస్తులను స్వయంగా హైదరాబాద్ కు పిలిపించి దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది కార్మికులు ఉపాధి పొందుతున్న రంగం వస్త్ర పరిశ్రమ రంగం కావున ఈ రంగంలోని కార్మికులకు నిరంతరం,స్థిరమైన ఉపాధి మార్గాన్ని చూపించాలని ఉద్దేశంతో బతుకమ్మ చీరల పథకాన్ని రూపకల్పన చేసి ఈపథకం ద్వారా తెలంగాణ ఆడపడుచులకు పండగపూట ప్రభుత్వం తరపున చీరను కానుకగా ఇస్తూ ఇటు నేత కార్మికులకు ఉపాధి చూపించేలా రూపొందించిన గొప్ప పథకం ఈ బతుకమ్మ చీరల తయారీ పథకం అని అన్నారు. ఇప్పటివరకు దాదాపు 7 సార్లు ప్రభుత్వం నుండి బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లను ఇప్పించి కార్మికులకు ఉపాధి కల్పించింది గత ప్రభుత్వం అని అన్నారు. నేడు పాత ఆర్డర్లు ముగిసి దాదాపు 4 నెలలు పూర్తయిన రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పాత బకాయిలు చెల్లించకుండా,కొత్త ఆర్డర్లు ఇప్పించకుండా వస్త్ర పరిశ్రమను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తుందని అన్నారు. కార్మికులకు ఆర్డర్ ఇచ్చి ఆదుకోవాలని,పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, సీనియర్ నాయకులు బోల్లి రామ్మోహన్,పట్టణ ఉపాధ్యక్షులు ఎండి సత్తర్,కార్యదర్శి మ్యాన రవి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ఆసాముల కార్మికులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్‌లో గుట్టలుగా పేరుకుపోయిన చెత్త

**- డంప్ యార్డ్‌లో గుట్టలుగా పేరుకుపోయిన చెత్త - లీజు గడువు పొడిగించిన ప్రారంభం కాని మైనింగ్**

**- చూస్తూకూర్చున్నా అధికారులు - మైనింగ్ కంపెనీపై చర్యలు శూన్యం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని డంప్ యార్డ్‌లో చెత్త కుప్పలుగా పేరుకుపోతుంది. నెలలు గడుస్తున్నా బయోమైనింగ్ కి ఇచ్చిన ఏజెన్సీ తన పనులను ప్రారంభించకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే వుండడం... వేసవికాలం ప్రారంభం కావడంతో చెత్త కుప్పలకు నిప్పు అంటుకొని వచ్చే పొగతో ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారు. కుప్పలుగా పేరుకుపోయిన చెత్తను బయోమైనింగ్ ద్వారా తొలగించే పనిని స్మార్ట్ సిటీ నిధుల కింద హర్షిత ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, దాని జాయింట్ వెంచర్ సిరి కన్స్ట్రక్షన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, డిఎం సొల్యూషన్స్ కు స్మార్ట్ సిటీ పనుల కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వారికి అప్పగించింది. ఒప్పందం జరిగిన నాటి నుండి పనుల్లో జాప్యం జరుగుతు వస్తుంది. నిర్ణీత గడువులోగా చేయాల్సిన పనులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన చెత్తకుప్ప రొజు రోజుకు పెరు గుతూ పోతుంది .నిర్ణీత సమయంలో చెత్తను బయోమైనింగ్ ప్రాసెస్ చేయకపోవడంతో స్థలభావం వలన కొత్త చెత్తను పోయడం వల్ల గుట్టలుగా పేరుకుపోతుంది. యూనిట్లో ఆర్డీఎఫ్ ద్వారా వెలుబడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు అక్కడి నుండి తరలించాలి. కానీ ఇక్కడ పనులు ప్రారంభం నుండి ఆ వ్యర్థాలను అలాగే నిలువ ఉంచడం వలన చెట్లు మొలిచే పరిస్థితి చేరుకుంది. ఇలా ప్రతి విషయంలో నిర్లక్ష్యం వహించడంతో కరీంనగర్ ప్రజలు చెత్త కుప్పలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు తూతు మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుం టున్నారు. సదరు కంపెనీ కాంట్రాక్ట్ ముగిసిన అధికారులు దానిని పొడిగించారు. అయిన కూడా మైనింగ్ పనులు జరగడం లేదు.పొడిగించిన గడువు కూడా ఏప్రిల్ నెలలో ముగుస్తున్న అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంలో దాగివున్న మర్మం తెలియడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.







# నిబంధనలకు విరుద్ధంగా హైవేపై వైన్స్ షాప్ ఏర్పాటు

**- రోడ్డుపైనే వాహనాల పార్కింగ్ - వాహనదారులకు ఇబ్బందులు**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఎక్సైజ్ కార్యాలయానికి దగ్గరలో నిబంధనలకు విరుద్ధంగా హైవేపై వైన్స్ షాప్ ఏర్పాటు చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. హైవేకు 500 మీటర్ల దూరంలో షాప్ ఏర్పాటు చేయాలనే నిబంధనకు విరుద్ధంగా షాప్ రోడ్డుపై ఏర్పాటు చేయడంతో విక్రయదారులు వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారం వుంటుంది. రాత్రి వేళల్లో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాహనదారులు తెలియజేస్తున్నారు. అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా హైవేపై ఏర్పాటు చేసిన వైన్స్ షాప్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# నారాయణపూర్ కాల్వ పనులు పూర్తి చేయిస్తా

**- రైతుల ఇబ్బందులు తీరుస్తాం - తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు**

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాల్వ పనులను పూర్తి చేయించి రైతుల ఇబ్బందులను తీరుస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. శుక్రవారం గంగాధర్ మండలం ఉప్పర మల్యాల గ్రామంలో రూ.1.76 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నారాయణపూర్ ప్రాజెక్టు కాల్వ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. త్వరలో కాల్వ పనులు ప్రారంభించి రైతుల సాగునీటి కష్టాలను తీరుస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నదని, వారి కష్టాలు తీర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కరువును కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని కొందరు మూరు?లు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యానికి రాజకీయం అంట గట్టడం వారి సంకుచిత బుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను గమనిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని, ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో కే మహేశ్వర్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వీ గంగాధర్, వైస్ ఎంపీపీ రాజగోపాల్, ఎంపిటిసి జమున నగేశ్, ఎంపీడీవో మల్హోత్రా, తహసిల్దార్ శ్రీనివాస్, డీఈలు తిరుపతి, చంద్రయ్య, ఏడీలు సత్యనారాయణ, అంజయ్య ఏఈలు సవాయి నాయక్, శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎజెండాగా పని చేస్తా

**- పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి - మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

అభివృద్ధి నా ఎజెండా.. సంక్షేమం నా అభిమతం.. అభివృద్ధి, సంక్షేమం కోసం రాజీ పడేది లేదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిల్ల హరీష్‌తో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయ కులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,జగిత్యాల మున్సిపల్ చైర్ప ర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ల ఈసందర్భంగా ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ సమగ్రాభి వృద్ధే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. అన్ని రంగాల్లో జగిత్యాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నామని దీనికి ప్రజలు మద్దతు నివ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ గా పోటీ చేస్తున్నని దీనికి ప్రజల ఆశీర్వాదం కావాలని అన్నారు.

**పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం**



జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాలలో అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామని అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని చైర్పర్సన్ జ్యోతి అన్నారు. ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని, ప్రతీ వార్డులో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డులుగా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చైర్పర్సన్ జ్యోతి అన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బండ శంకర్, కొత్త మోహన్ , అడెపు సత్యం, తదితరులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాలకు న్యాయం జరిగేల మా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుంది

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బలహీన వర్గాలకు న్యాయం జరిగేల మా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నగరంలోని ఇందిరా గార్డెన్స్ లో కరీంనగర్ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ కుల గణన కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేసిన వివిధ బీసీ కుల సంఘాలకు ధన్యవాదాలు..మీ బిడ్డగా ఇక్కడికి వచ్చిన అందరు ఆశీర్వదించండి అని అన్నారు.బలహీన వర్గాల మంత్రిగా ఇక్కడకి వచ్చా..మీరంతా నన్ను మరింత ముందుకు నడపాలనీ అన్నారు.బలహీన వర్గాల బిడ్డగా కుల వృత్తులకు మరింత అభివృద్ధి జరగడానికి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసాం, గతంలో ఉన్న కార్పొరేషన్లు యధావిధిగా కొనసాగుతాయి, వీటిపై అపోహలు వద్దనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 16 కార్పొరేషన్ ల ఏర్పాటు తొలి అడుగు.. కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా బలోపేతం అవడం పై మరింత ముందుకు పోతాం..కార్పొరేషన్ లు గత ప్రభుత్వం మాదిరి ఉత్సవ విగ్రహాలుగా మారవు.. వాటికి అత్యధికంగా నిధులు కేటాయించి వృద్ధిలోకి తీసుకువస్తాం అని అన్నారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్పొరేషన్ ల పై కూడా కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నారు, అది సరైనది కాదని అన్నారు.నా బీసీ వర్గ బిడ్డలకు సేవ చేసేందుకు నేను ఎప్పుడు ముందుంటా.. వెనుకబడిన కులాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగాలన్నదే మా లక్ష్యం.. వాటికి కచ్చితంగా నిధులు కేటాయిస్తాం..మేమెంతో మాకాంతా అన్న నినాదంతో బీసీ కుల గణన తీర్మానం చేసుకున్నాం..దీని ద్వారా బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు.ఇట్టి కుల సంఘాల ఐక్యవేదిక సభకు వైద్యుల అంజన్ కుమార్ ఆహ్వాన కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఏ కిరణ్ కుమార్, కేశి పెద్ది శ్రీధర్ రాజు, మెతుకు సత్యం, మడుపు మోహన చారి, నాంపల్లి శ్రీనివాస్, వీర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొ.కోదండరాం ను కలిసిన విఆర్ఏ ల వారసులు

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విఆర్ఏ ల వారసులు టి.జె.ఎస్. జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి అధ్వర్యంలో శుక్రవారం ప్రొ.కోదండరాం ను హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో కలిశారు. గత కొన్ని ఏండ్లుగా తాతలకు బదులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి సేవలు అందించిన మాకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తూ, వినతి పత్రం అందజేశారు. ఆయా ప్రాంతాల తహశీల్దార్ల, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉన్నత విద్యలు చదివిన మేమంతా వారసత్వ



ఉద్యోగం గా భావించి అన్ని రకాల సేవలు అందించామని వివరించారు. ఇతర శాఖల్లో విఆర్ఏ ల సర్దుబాటు, ఉద్యోగంలో మార్పులు చేయడం పట్ల వయస్సు మీరి లబ్ది చేకూరడం లేదన్నారు. వారసుల్లో కొడుకులు – బిడ్డలు కూడా ఉద్యోగం చేయలేని వారి స్థానంలో మనుమలు – మనుమ రాండ్లు గత కొన్ని ఏండ్లుగా ఉద్యోగ బాధ్యతల్లో సేవలు అందించడం జరుగుతు ఒదన్నారు. వీరందరినీ గుర్తించి ఉద్యోగం అందజేసి చట్ట బద్ధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ కోదండరామ్ కమిటి దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి ప్రవీణ్, పవన్ కుమార్, జుమ్మిడి ఓదెల్ జయదేవ్, అమిరిషెట్టి అజయ్, మేసు మధూకర్, సయ్యద్ పాషా, అనిల్ కుమార్, తిరుపతి, సాయి, జగదీష్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరాం 90వ జయంతి వేడుకలు

**సూర్య, చొప్పదండి**



బీఎస్పీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి కాన్షీరామ్ 90 వ జయంతి వేడుకలు చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన వారసుడు అంబేద్కర్ ఆలోచన విధానమే బహుజనల విముక్తి మార్గమని నమ్మి తను చేస్తున్నటువంటి సైంటిస్టు ఉద్యోగాన్ని,కుటుంబాన్ని వదిలి పెట్టి కోట్లాది మందిని నడిపించిన కార్యశీలి కాన్షీరామ్ అని కొనియాడారు. ఏక్ ఓటు ఏక్ నోట్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా సైకిల్ పై యాత్ర చేశారని తెలిపారు. భారతదేశంలో విప్లవత్మక రాజకీయాలకు పునాదులు వేశాడు అని కొనియా డారు. కార్యక్రమంలో, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, దండే కృష్ణ, మాజీ ఎంపీటీసీ రత్నం, రాజలింగం, అంజయ్య, శ్రీనివాస్, అనిల్, నరేష్ రావణ్, హరీష్, రిషి, శ్రీనాథ్,మల్లేశం, లచ్చయ్య, రజాక్, అశోక్, ప్రశాంత్, రామారావు, కార్తిక్, రిషి తదితరులు పాల్గొన్నారు.

## 28న హుజురాబాద్ బార్? అసోసియేషన్? ఎన్నికలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్? బార్? అసోసియేషన్? కు ఎన్నికలు ఈనెల 28న నిర్వహించనున్నట్లు హుజురాబాద్? బార్? అసోసియేషన్? అధ్యక్షుడు, చీఫ్? ఎలక్షన్? ఆఫీసర్? కంకణాల భగవాన్? రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్ కార్యా లయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు చీఫ్? ఎలక్షన్? ఆఫీసర్? కంకణాల భగవాన్? రెడ్డి తో పాటు ఎలక్షన్? ఆఫీసర్లు గా సీనియర్? న్యాయవాదులు నక్క సత్యనారాయణ, జెమ్స్ లు వ్యవహరి స్తారన్నారనీ అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్?, వైస్? ప్రెసిడెంట్?, జనరల్ సెకరెట్రీ, జాయింట్? సెక్రటరీ, లైబ్రరీ సెక్రటరీ, ట్రెజరర్?, స్పోర్ట్ కల్చరల్ సెకరెట్రీ, సీనియర్? ఈసీ మెంబర్?, జూనియర్? ఈసీ మెంబర్?, లేడి ఈసి మెంబర్? లను సభ్యులు ఎన్నుకుంటారని తెలిపారు. అసోసియేషన్ లో 117 మంది న్యాయవాదులు ఉన్నారని, నామినేషన్లు ఈనెల 18 నుండి 20 వరకు స్వీకరిస్తారని, 21 న నామినేషన్ల పరిశీలన, 22న ఉపసంహరణలు ఉంటాయని, పోటీచేసే అభ్యర్థుల ఫైనల్ లిస్టును అదేరోజు నోటీసు బోర్డులో ఉంచుతామని అన్నారు. 28న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫలితాలు ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరికలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని గోవింద పల్లె కు చెందిన కొలగని లచ్చన్న, మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి భారతపు లింగారెడ్డి, జగిత్యాల పట్టణ మున్నూరు కాపు సంఘ డైరెక్టర్ ముసుకే శ్రీను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇనుగుర్తి భూషణం, నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యా నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణిప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల కమలా నిలయంలో భారతీయ జనతా పార్టీలో చేరగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ సభ కోసం గీతా విద్యాలయంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, కాసెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయక ఆహార పద్ధతులను అలవర్చుకోవాలి

### - సూపర్వైజర్ శైలజ

**సూర్య జగిత్యాల**



ప్రాంతీయ సాంప్రదాయక ఆహార పద్ధతులు, పోషకాహారం అలవాట్లను తప్పనిసరిగా పిల్లలు తల్లులు అలవాటు చేసుకోవాలి అని సారంగాపూర్ మండ లం రెచపెల్లి సెక్టార్ సూపర్ వైజర్ శైలజ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్, పోషణ పక్షోత్సవాలలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లోని అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రం లో పోషన్ బీ..పడాయి బీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రీస్కూల్ తల్లులకు, బాల్య సంరక్షణ విద్య ఈ సి సి ఈ సంసిద్ధ అసెస్మెంట్ కార్డ్స్, అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాలలో పిల్లలను భాగస్వామ్యంలో చేయడం ద్వారా వారు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా భాషా పరంగా అభివృద్ధి చెందుతూ బడికి సంసిద్ధులు అవడానికి దోహద పడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల హెచ్ ఎం వెంకట లక్ష్మి, ఏ ఎన్ఎం శారద, అంగన్వాడి టీచర్లు గంగా జమున,శారద,దేశపాల,స్వప్న,సుజాత,జమున,ఆశాలు లలిత,మంగా, గర్భిణీ స్త్రీలు మహిళలు, కిశోర బాలికలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక ఇబ్బందులు లేకుండా అదాయభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

### - ఐకేపీ ఎపిడి - ఏ.చరణ్ దాస్

**సూర్య జగిత్యాల టౌన్**



మహిళలు మహిళ సంఘాల ద్వారా ఇస్తున్న బ్యాంక్ లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు తీసుకొని ఆదయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని జిల్లా ఐకేపీ ఎపిడి ఏ.చరణ్ దాస్ అన్నారు. జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం రూరల్%ు%అర్బన్ మండల సమాఖ్య ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తుందని,వడ్డీ లేని రుణాలు, మహిళలకు భీమా, యూనిట్స్ కి మార్కెటింగ్ సదుపాయాలు ఇలా అవకాశాలను మహిళ సంఘాలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమం నిర్వహించారు. సమాఖ్య ల తరపున వి.ఓ.ఏ.లకు సన్మానించి అభినందించారు. డీపీఎం లు విజయలక్ష్మి, మల్లేశం, ఎపియం వి.గంగాధర్, సి.సి లు మరియా, రవీందర్, గంగారాం, శ్రీనివాస్, విద్యాసాగర్,అన్ని గ్రామాల వి.ఓ.అధ్యక్షురాళ్లు,వి.ఓ.ఏ.లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలి

**సూర్య జగిత్యాల**

లిక్కర్ కేసు లో అక్రమంగా అరెస్ట్ చేసిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళా ప్రజాప్రతినిధి అని చూడకుండా సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండగా ఢిల్లీ పోలీసులు ఎమ్మెల్సీ కవిత ఇంటిలో సోదాలు నిర్వహించి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం లోకసభ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ను బలహీనపరచడానికి చూస్తుందని అన్నారు. ఎమ్మెల్సీ కవితను బేషరతుగా విడుదల చేయాలని లేకుంటే రోడ్లపై వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి సైతం వెనకాడమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రభాకర్, తెలంగాణ ఉద్యమకారులు సాంబారి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని సుమారు 320 పశువులకు గాలి కుంటు వ్యాధి వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్య అధికారి డాక్టర్ నరేష్ తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వైరస్ ప్రధానంగా గాలి, వ్యాధి గ్రస్త పశువుల విసర్జితాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో నోటి పుండ్లు, కాలి గిట్టల మధ్యలో పుండ్లు ఏర్పడి లాలాజలం కారుతుంది. పాల దిగుబడి కూడా గణనీయంగా తగ్గుతుంది. మేత సరిగా మేయక నీరసించి చివరకు చనిపోతాయి. కాబట్టి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు 3 నెలల వయసు దాటిన జీవాలకు వేయించుకోవాలి అని సహాయ సంచాలకులు డాక్టర్ నరేష్ బోనగిరి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి,ఎంపీటీసీ భూమా రెడ్డి, పశు వైద్యాధికారి గడ్డం నరేష్, రైతులు వేణు రావు , భీంరావు, రాం మోహన్, పశువైద్య సిబ్బంది నాగేందర్, అనిల్,పోచయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2019 చట్టంతో వినియోగదారుల హక్కుల రక్షణ

### - జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న వినియోగదారుల హక్కులు, రక్షణ చట్టాలను కాపాడాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవంను పలు శాఖల అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం, పరిష్కరించడం కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త వినియోగదారుల చట్టము, 2019 రూపొందించిందని తెలిపారు. వినియోగదారులు ప్రతి వస్తువు బిల్లు, నాణ్యత ప్రమాణాలతో సరకులును పొందాలని, లేదంటే కాన్స్యూమర్ ఫోరం నందు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇటీవల ఆన్లైన్ వ్యాపారం పెరిగిపోయిన కారణంగా వినియోగదారులు నష్టపోతున్నారని ఆన్లైన్ మోసాల పట్ల వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా పౌరసరఫరా అధికారి, జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ, తూనికలు, కొలతల అధికారి పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, చౌకధరల దుకాణముల డీలర్లు, ఎల్ పి జి డీలర్లు, పెట్రోల్ బంక్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పోషణ పక్వాడ అవగాహన సదస్సులు

**సూర్య జగిత్యాల అర్బన్:**



జగిత్యాల పట్టణంలో గల 37 వార్డులో శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో గర్భవతులు పాటించాల్సిన ఆహార నియమాలు, తీసుకోవలసిన ఆహార పదార్థాలు, వ్యాయామం తదితర అంశాలపై వార్డులో నవె ాదు కాబడిన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల పోషక విలువలపై ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహార పదార్థాలపై సవివరంగా తెలియజేశారు. బాల్యారంభ విద్యనభ్యసించే దశలో ఉన్న శిశువులకు వారికి సమకూర్చిన ఆటవస్తులపై, ప్లే చార్టులపై అవగాహన కల్పించి ,శిశువుల విద్యారంభానికి మొదటి మెట్టు అంగన్వాడి స్కూల్ అని ,ఓనమాలు నేర్పేది అంగన్వాడీ టీచర్లేనని శిశువులకు ఓ తల్లిలా ఓ టీచర్ లా ఆలనా పాలనా చూసుకుని పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ సిబ్బంది పునాదులు వేస్తున్నారని, పిల్లల భవితవ్యం అంగన్వాడీ నుంచే మొదలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి, సూపర్వైజర్ స్వరూప రాణి, 37 వ వార్డు అంగన్వాడీ టీచర్ గుగ్గిళ్ళ స్వప్న, వి.మాధవి, ఎస్.కళ్యాణి, ఎం.మమత, వార్డులోని తల్లిదండ్రులు, పిల్లలు, వార్డు పెద్దలు, పలు పార్టీల వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లలితాంబిక విగ్రహాల ఊరేగింపు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లలితాంబిక దేవాలయంలో 16 రోజుల పండుగలో భాగంగా లలితాంబిక ఉత్సవ విగ్రహాలను రాయికల్ పురవీధుల గుండా మంగళ వాయిద్యాల మధ్య ఊరేగించారు. అనంతరం దేవాలయంలో మాతలచే బోనాలు, మరియు మంగళ హారతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గురూజీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు తమ్మినేని గంగాధర్,సభ్యులు సురతాని భాగ్యలక్ష్మి, తోకల రాజేందర్, సుభాష్ రాజ్, మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

**సూర్య మల్యాల**

నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ అనేక అభివృద్ధి పనులు చేసిన బండి సంజయ్ కుమార్ మళ్లీ ఎంపీగా అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు కోరారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో మండల బిజెపి శ్రేణులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పనులు కోసం 850 కోట్లు మంజూరు చేశారు.అయితేఇందులో కరీంనగర్ పార్లమెంట్



పరిధిలో అభివృద్ధి పనులు కోసం బండిసంజయ్ సంజయ్ కుమార్ మల్యాల ఎక్స్ రోడ్ నుండి నూకపెల్లి రామన్నపేట మీదుగా మేడిపల్లి మండలం లో కాసారం గ్రామం వరకు డబల్ రోడ్డు పనులకు 25 కోట్లు సెంట్రల్ రోడ్ ఫండ్ కింద మంజూరు చేయడం జరిగిందన్నారు మల్యాల నుండి నూకపెల్లి మీదుగా మేడిపల్లి మండలం వెళ్ళే ప్రజలకు మేలు మేలు జరుగుతుంది అన్నారువీటి తో పాటు ఈజీఎస్ నిధుల1 కోటి15లక్షలు తో మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేశారు మండలం కేంద్రం లో 15 లక్షలుతాటిపల్లి గ్రామానికి 10 లక్షలుమంజూరు చేసిన ప్రొసీడింగ్ కాపీలనుఆయా గ్రామాల పార్టీ నాయకులకు అంద జేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రవ ంలో బిజెపి మండల అధ్యక్షులు మండలం అధ్య క్షులు నేరెళ్ల శ్రవణ్ రెడ్డి, గాజుల మల్లేశం,, నూలు గొండ సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పిల్లి రాజేశేఖర్ కెల్లేటి రమేష్ బోడిగే సురేష్. పరమేష్, సాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలు కుల సంఘాలకు ఎంపీ లార్డ్స్ నిధుల మంజూరు.

**సూర్య, రాయికల్**

నిజమాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నిధులనుండి పలుకుల సంఘాలకు నిధులు మంజూరు చేయగా,స్థానిక మండల నాయకులు కుల సంఘాల సభ్యులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. మండలం లోని మైతాపూర్ గ్రామంలోని ఉత్తర వాడ రెడ్డి సంఘ భవనానికి రూ. 4, లక్షలు,రామాజీపేట మున్నూరు కాపు(ఇప్ప కాడ ) కుల సంఘానికి రూ.4 లక్షల విలువగల ప్రొసి టింగ్ పత్రాలను కుల సంఘం సభ్యులకు బీజేపీ పార్టీ రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేణి వేణు అందజేశారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి,సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి కి కుల సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైతాపూర్ ఎంపీటీసీ,మండల యూత్ అధ్యక్షుడు రాజనాల మధుకర్,రామాజీపేట ఎంపీటీసీ ఆకుల మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ,మండల ఐటీ సెల్ కన్వీనర్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,బిజెపి గ్రామ సీనియర్ నాయకులు దొంగ లింగారెడ్డి, కొల్ల రవి, పాలడుగు లింగారెడ్డి, శివనీతి కిష్టయ్య, పాలడుగు రామన్న, ఎన్గందుల రాకేష్, పడిగెల హరీష్, కోలా శంకర్ కంటే భూమేష్ పల్లికొండ రాజు,ద్యాగా లచ్చన్న, సంఘ అధ్యక్షులు కోలరాజు, హాయ్ కుల్లాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపి స్థానాన్ని గజ్జలకాంతం కు కేటాయించాలి

**- అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్**

**సూర్య ఎండపల్లి 01**



పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కేటా యించాలని కోరుతూ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఎండపల్లి మండల అధ్యక్షుడు చొప్పదండి లక్ష్మణ్ ,ఆద్వర్యంలో శుక్రవారం ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 80లక్షల మంది మాదిగలు ఉన్నారని, పెద్దపల్లి, పార్లమెంట్ పరిధిలో నాలుగు లక్షలకు పైగా ఓటర్లు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్ని కలలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు నిచ్చినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని గజ్జెల కాంతం, మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుకు, విజ్ఞప్తి చేశారు. . ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు దూడ భూమయ్య,మండల అధ్యక్షుడు చొప్పదండి లక్ష్మణ్, గ్రామ అధ్యక్షుడు,చిలుక శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడుచొప్పదండి రాజయ్య , ఉపాధ్యక్షుడు చిలుక రాజేశం, చొప్పదండి శ్రీనివాస్, కోశాధికారి చిలుక ప్రవీణ్, చిలుక సతీష్, మహిళా అధ్యక్షులు చొప్పదండి సత్తమ్మ, ఉపాధ్యక్షులు, చిలుక పద్మ, చిలుక రాయమల్లమ్మ, ఉప్పులేటి లింగయ్య,

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన నూతన పాలక మండలి సభ్యులు.

**సూర్య,రాయికల్**



రాయి పట్టణంలోని హనుమాన్ దేవాలయం ఉత్సవ కమిటీ నీ ఏర్పా టు చేస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. దేవాలయం నూతన ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గా దాసరి గంగాధర్, సభ్యులు గా నరంశెట్టి మనోజ్, రాయల్ల ప్రభాకర్ ,సందెల గణేష్,ఒజ్జెలా రాజారెడ్డి,నోముల జ్యోతి, కల్లేడ రాజు లు నియామకం కాగా, మర్యాద పూర్వకంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందిచారు.



## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**- అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి**

**సూర్య కోనరావుపేట**

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అధికారులను ఆదేశించారు. కొనరావ ుపేట మండలం నాగారం గ్రామంలో శుక్రవారం అదనపు కలెక్టర్ పర్యటి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య ఎంపీఓ మీర్జా, పంచాయతి కార్యదర్శి అప్సాన, వాటర్ కమిటీ చైర్మన్ దుంపేట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలం లో జిల్లా పరిషత్ సీఈఓ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ కాకరాల నరేందర్ పర్యటించారు. మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిధులతో పూర్తి కార్యక్రమాలు, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. కొత్త పనులకు శ్రీకారం చుట్టావద్దన్నారు. మండల కార్యాలయంలో త్వరలో సూపర్ డెంట్ తో పాటు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రామగిరి ఎంపీడీవో బి. శైలజ రాణి, ఎంపీవో సమ్మిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు షరీఫ్, కవిత, తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం ఎన్టీపీసీ కి సౌర్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అవార్డు

**సూర్య-గోదావరిఖని:**



సౌర్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అవార్డును రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం అవార్డును సౌర్ ఎనర్జీ గ్రూప్ ఎడిటర్ ప్రసన్న సింగ్ కేదార్ రంజన్ పాండుకు అందజేశారు. రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో భారతదేశంలోనే అతిపెద్ద తేలియాడే సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి గాను ఈ అవార్డు లభించింది. ఈ సోలార్ ట్రైల్‌బ్లేజర్స్ కాన్ఫరెన్స్, అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య వక్తగా కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ రామగుండం లో ఉన్న 100 మెగావాట్ల సామర్థ్యం గల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ గూర్చి సంక్షిప్తంగా వివరించారు.

## కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య,రాయికల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కుమ్మర యూత్ ప్రధాన కార్యదర్శి,బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధరి సురేష్ ప్రజాపతి ప్రభుత్వాన్ని కోరారు.రాయికల్ మండల కేంద్రములో సురేష్ ప్రజాపతి మాట్లాడుతూ ఉమ్మడి పది జిల్లాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్,వర్క్ షాప్ నిమిత్తం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ని కుమ్మర కార్పొరేషన్ లో విలీనం చేయాలని, రాజాస్థాన్,కర్ణాటక మోడల్ లో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలన్నారు.కుమ్మర సామాజిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల్లో ప్రతి జిల్లాలో ప్రభుత్వ స్థలం కేటాయించాలన్నారు.వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,తెలంగాణ రాష్ట్రంలో కుమ్మర సామాజిక వర్గం మూడు శాతం ఉన్నారని,ఉమ్మడి పది జిల్లాల్లో ప్రతి జిల్లా లో కుమ్మర సమాజం వర్గం తయారు చేసే పింగాణి మట్టి పాత్రలకి, మార్కెటింగ్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి కృషి చేయాలని,ఈ సామాజిక వర్గానికి సబ్సిడీ రూపంలో ప్రభుత్వం రాయితీలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చ్టేశారు.

## కాకా వారసుడు వంశీకృష్ణకు ఎంపీ టికెట్ కేటాయించాలి

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకా వార సుడు గడ్డం వంశీకృష్ణకు టికె ట్ కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు ఉను కొండ శ్రీధర్ పటేల్ అధిష్టానాన్ని కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాకా,వివేక్ వెంకట స్వామి హయంలో ఎంతో అభివృద్ధి జరిగిందని గతంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాకా వారసుడైన వంశీకృష్ణకు టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. విశాఖ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వంశీకృష్ణ ప్రజల మన్ననలను పొందాడని అన్నారు. వంశీకృష్ణ అభ్యర్థిత్వాన్ని వెంటనే ప్రకటించాలని ముఖ్య నేతలను కోరారు.ఈ సమా వేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సజ్జత్, బాలసాని సతీష్ గౌడ్, ఉను కొండ భూమయ్య, వైకుంఠం, అడ్డగుంట శ్రీనివాస్, ఇమ్రాన్, కోతుల ప్రవీణ్, కోరం నరేందర్ రెడ్డి, బండి రాజు, అనుమాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం రూ.850 కోట్లు మంజూరు

**- బండి సంజయ్ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం - కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.107 కోట్లు విడుదల**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల (CRIF) నిధి కింద తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి రూ.850 కోట్లను కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సంబంధించి మొత్తం 31 రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి కమల్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రతిపాదనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4 రహదారుల నిర్మాణానికి రూ.107 కోట్లను విడుదల చేసింది. కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల పరిధిలో మొత్తం 57 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసింది. వాటిలో గన్నేరువరం నుండి బెజ్జంకి వరకు మొత్తం 23 కి.మీల పరిధిలోని సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరిస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం రూ.32 కోట్లను విడదలు చేశారు. అట్లాగే అంతక్కపేట నుండి కొత్త కొండ వరకు మొత్తం 10 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు విడుదల చేశారు. మల్యాల నుండి నూకపల్లి, రామన్నపేట గ్రామాల మీదుగా కాచపల్లి వరకు మొత్తం 11.7 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేశారు. దీంతోపాటు హుస్నాబాద్ నుండి రామవరం వరకు మొత్తం 11.5 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూన.25 కోట్లను విడుదల చేయడం గమనార్హం మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం సీఆర్ఐఎఫ్ కింద రూ.107 కోట్లను విడుదల చేయడంపట్ల బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి కోమట ిరెడ్డి వెంకటరెడ్డికి క్రుతజతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, రోడ్ల నిర్మాణం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని బండి సంజయ్ తెలిపారు. తాము పంపిన ప్రతిపాదనలకు పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం సహకరించి ఉంటే రోడ్ల నిర్మాణానికి మరిన్ని నిధులు వచ్చేవన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే నిధులొస్తాయనడానికి ఇది నిదర్శనమన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు 23 కళ్యాణ లక్ష్మి,17 షాదీ ముబారక్ (?40 లక్షల 4వేల 640 రూపాయల) చెక్కులను శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంతో పాటు, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా డబ్బుతో సహా తులం బంగారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని, ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేదని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం, 200



యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని భద్రాద్రి రామయ్య సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ప్రాధాన్యత క్రమంగా ఇల్లు కేటాయించడం జరుగుతుందని, ఇండ్ల కోసం ఎవరికీ డబ్బు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్ , తూముల సుభాష్, నెతెట్ల కుమార్, అమరేష్, శ్రీకాంత్, ఎంపీటీసీలు ఏడెల్లి శంకర్, సందవెని రాజేందర్,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్ల శంకుస్థాపన ...**

పెద్దపల్లి మండలంలోని హానుమంతునిపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు ?5 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లకు శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మూర్తి , గన్నమనేని తిరుపతి రావు, గుజ్జుల కుమార్, వసు, రమేష్, సతీష్, ప్రసాద్, సుధాకర్ రావు,పలువురు ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

**సూర్య కోనరావుపేట**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. కోనరావుపేట మండలంలో పలు గ్రామాల్లో ఎంపీ నిధుల నుండి మంజూరైన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. నాగారం, ధర్మారం గ్రామాలలో ఎరువుల గోదాం నిర్మాణానికి ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేయగా పాక్స్ చైర్మన్ సంకినేనీ రామ్మోహన్ రావు తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రజలందరూ బిజెపి పాలనను కోరుకుంటున్నారని అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని కొలనూర్,మరిమడ్ల గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణానికీ ఎంపీ నిధులు మంజూరు చేయగా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్,బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు, మండల అధ్యక్షుడు రామచంద్రం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ,పాక్స్ వైస్ చైర్మన్ మహేష్, డైరెక్టర్లు పోట్లపల్లి సత్యనారాయణ రావు,ఇప్పరాములు, రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ప్రాధాన్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**- జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పౌష్టికాహారం ప్రాధాన్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. శుక్రవారం ధర్మారం లోని అంగన్వాడీ కేంద్రంలో జిల్లా



మహిళా సాధికారత ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం రోజు తీసుకునే ఆహారంలో మంచి పోషక విలువలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సాధికారిత గురించి వివరించడం జరిగింది. అలాగే అంగ న్వాడి సూపర్వైజర్ బ్లాండిన మాట్లాడుతూ ఈ పక్షం రోజుల యొక్క కార్య క్రమాలు వాటి యొక్క ముఖ్య ఉద్దేశం గురించి గర్భిణీలకు,బాలింత స్త్రీలకు వివరించారు. అనంతరం ధర్మారం జిల్లా పరిషత్, కస్తూర్బా బాలికల విద్యా లయంలో విద్యార్థులకు ఉన్నత విద్య, చైల్డ్ మ్యారేజెస్, హైజిన్,సేఫ్టీ అండ్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీమతి ఛాయాదేవి ఉపాధ్యాయులు రాజు అంగన్వాడీ టీచర్స్ కళావతి, భాగ్యలక్ష్మి,రమాదేవి, కస్తూర్బా ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మెడికల్ సూపర్వైజర్ విజయ లలిత, ఆశకార్యకర్త లావణ్య, విద్యార్థులు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరామ్ 90వ జయంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ఘనంగా కాన్షిరామ్ 90వ జయంతి నిర్వహించారు. రామగిరి మండల అధ్యక్షుడు రేణుకుంట్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని నియోజకవర్గ ఇంఛార్జి జన గామ రవి కుమార్ హాజరయ్యారు. కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి కాన్సిరాం అని, అదే విధంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు సాధించి పెట్టిన రాజనీతిజ్ఞుడు అని, భారత దేశంలోనే రాజకీయ ప్రకంపనలు రేపిన గొప్ప రాజకీయ సైంటిస్ట్ మాన్యవార్ కాన్షిరామ్ ని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏటా సంపత్, కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని మండల అధ్యక్షుడు కాసిపేట రాజ్ కుమార్, మహాముత్తారం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, పింగిలి విష్ణు, దూడపాక తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు వేసవి సందర్భంగా సౌకర్యాలను కల్పిం చాలని ఎస్వోటు జిఎం గుంజ పడుగు రఘుపతికి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజే శారు. వేసవికాలంలో కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, షెల్టర్ నిర్మాణం, త్రాగునీరు కల్పించడం, తదితర సౌకర్యాలను కల్పించాలని వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఎస్.రమేష్, చంద్రమోహన్, సతీష్, పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10 వేల మంది బీసీ (%ూ,దీ,ఐ%)అభ్యర్థులకు 1500 రూపాయల చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్ లైన్ లో www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు, మరిన్నీ వివరాలకు 040-24071178, 040-27077929 ఫోన్ నంబర్ ల నందు సంప్రదించాలని తెలిపారు.

## పుస్తె మట్టెలు అందజేత

**మల్యాల సూర్య**



మల్యాల మండల కేంద్రం చెందిన ఉంగరాల రాజయ్య హోటల్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. వారి కూతురు ఉంగరాల వరలక్ష్మి వివాహం ఈనెల 16న జరగనున్న నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు గుడి రవితేజ, సంతోష్ లు అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయంగా రూ. 10.116 పుస్తె మెట్టెలు చేపించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ముకుంద సంతోష్ నాగుల రాకేష్ గుగ్గిళ్ళ వెంకటేష్ బట్ల సాగర్ రాజనర్సు గుడేటి రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు

## 'నాగండ్ల' కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడ విద్యా వ్యవస్థకు మూల స్తంభంగా నిలుస్తున్న వికాస్ రవి కుమార్ సమాజంలో నిస్వార్థంగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా హోలీ స్పిరిట్ అనే క్రిస్టియన్ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. రవి ప్రాథమిక విద్యాభ్యాసం 1992లో స్థానిక సింగరేణి పాఠశాలలో పూర్తిచేసి, ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం హుజురాబాదులోని శాతవాహన కళాశాలలో, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ వివిధ యూనివర్సిటీలలో పూర్తి చేశారు. ఒక చిన్న ప్రైవేటు కళాశాలలో క్లర్క్ గా ప్రారంభించిన ఆయన జీవన ప్రయాణం అంచలంచెలుగా ఎదుగుతూ... అదే కళాశాలను దత్తత తీసుకొని సుమారు 11 సంవత్సరాల చరిత్రలో ఎంతోమంది విద్యార్థులను లాయర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు, వ్యాపారవేత్తలు, పోలీసులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులుగా తీర్చిదిద్ది వారి యొక్క ఉన్నత స్థానానికి మెయిన్ పిల్లర్ గా విద్యా సేవలు అందిస్తున్నారు. నాగండ్ల రవికుమార్ వివిధ రంగాల సేవలకు గుర్తింపునిస్తూ గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ మమత, డాక్టర్ అబ్రహం ఆయనకు డాక్టరేట్ అందజేశారు. రవి డాక్టరేట్ పొందడం పట్ల రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే కాకుండా దాదాపు రాష్ట్రమంతటా కూడా హర్షాతిరేఖాలు ఘనంగా వ్యక్తం అవుతున్నాయి. గోదావరిఖని "ఎడ్యుకేషన్ డైమండ్"గా రవి పలువురిచే ప్రశంసలు అందుకుంటున్నారు.

## ప్లాస్టిక్ తో మానవ మనగడకు ముప్పు..

**- డి.ఈ.ఓ. - డి.మాధవి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్లాస్టిక్ వాడకం వల్ల మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ, నేషనల్ గ్రీన్ కోర్ ఎన్.జి.సి. (జాతీయ హరిత దళం) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాటిక (డ్రామా), ఏకపాత్రాభినయం పోటీలు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బట్ట సంచులు, స్టీల్,రాగి డబ్బాలు, మట్టి పాత్రలు వాడేవారని అప్పటి వారంతా ఆరోగ్యంగా ఉండి జీవితాన్ని ఆనందంగా గడిపారని, ఆ పరిస్థితులు తిరిగి రావాలన్నారు. విద్యార్థులు నాటక ప్రదర్శన, ఏకపాత్రాభి నయం ద్వారా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శిస్తూ సమాజానికి ఒక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, ఎన్జీసీ జాతీయ హరిత దళం స్టేట్ ప్రాజెక్టు అధికారి బి.విద్యాసాగర్, జిల్లా జాతీయ హరిత దళం సమన్వయ అధికారి గూళ్ళ అంజన్ కుమార్, జిల్లా సెక్టోరియల్ అధికారులు ఐ.విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, జి.సి.డి.ఓ - కవిత, న్యాయ నిర్ణేతలుగా పి.సాధన, కే.మంజుల, కే.మహిపాల్ రెడ్డి, గైడ్ టీచర్స్, ఎన్.జి.సి., విద్యార్థినీ, విద్యార్థులు, సి.ఆర్.పిలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ప్రముఖులు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచా యతీరాజ్, రూరల్ డెవ లప్మెంట్ కమిషనర్ పి. కాత్యా యని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామి వారి దర్శ నము అనంతరం నాగిరెడ్డి పండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు. ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతి రావు లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండు కోట్ల నిధులు మంజూరు



**సూర్య- కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకోరుట్ల నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీలు కోరుట్ల, మెట్టుపల్లి పట్టణాలకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్ డి ఎఫ్ )పథకం ద్వారా మంచినీటి వసతి కల్పనకోసం, కోరుట్ల పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం పునరుద్ధరణ, షాదీ ఖాన అభివృద్ధి పనుల కోసం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నరసింగరావు రెండు కోట్ల 14 లక్షల 48 వేల రూపాయలు మంజూరు చేయించి నట్లు తెలిపారు . నియోజకవర్గం లో ఉన్న తాగునీటి సమస్యను జువ్వాడి నరసింగరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారని అలాగే దివంగత నాయకుడు మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానాలనుండి బీద ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కళ్యాణ మండపంనిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిం చారని అదే సమయంలోరాష్ట్ర శాసనసభకు ఎన్నికలు రావడం వల్ల పనులు కొంత అసంపూర్తిగా మిగిలి పోయాయనిఅన్నారు .ఆ తర్వాత గత 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఏమాత్రం పట్టించుకోలేదని దీనినికూడా ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జిమంత్రి దృష్టికి తీసుకువెళ్లినిదులు మంజూరు చేయాల్సిందిగా జువ్వాడి నరసింగరావు కోరారని దీనిపై తక్షణం స్పందించి నియోజకవర్గానికి రెండు కోట్ల 14 లక్షల 48 వేల రూపాయలు రూపా యలు మంజూరు చేశారని ,అందులో నుండి మెట్టుపల్లి మున్సిపాలిటీకి మంచినిటి వసతి కల్పన కోసం 50 లక్షల 8 వేల రూపాయలు కోరుట్ల పట్టణానికి మంచినీటి వసతి కల్పన కోసం 55 లక్షల 90 వేల రూపాయలు కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ అనుబంధంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 38 లక్షల రూపాయలు టిటిడి కళ్యాణ మండపం మిగులు పనుల పూర్తి కోసం 32 లక్షల రూపాయలు కోరుట్ల పట్టణంలోని శాది ఖానా మిగులు పనుల పూర్తి కోసం 38 లక్షల రూపా యలు నిధులు మంజూరు అయ్యాయని కృష్ణారావు తెలిపారు .ఈ సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఉమ్మ డి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కృష్ణారావు పేర్కొన్నారు.

# సమన్వయంతో పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం రోజున సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న పదవతరగతి వార్షిక పరీక్షలను సమయస్ఫూర్తితో, సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్, ఫాన్స్, సీటింగ్ ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని అన్నారు.



ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తూ, అవసరమైన ఒ. అర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరు కూడా సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, గాడ్జేస్, అనుమతి ంచబోమని స్పష్టం చేశారు. పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు నిర్వహించబడుతుంది అని, విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే వారి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను పూర్తిగా పరిశీలించిన (ప్రిస్కింగ్) చేసిన పైడపనే కేంద్రంలోకి అనుమతిస్తారు అని తెలిపారు. పరీక్ష కేంద్రంలో టాయ్ లెట్స్ తప్పనిసరిగా బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరీక్ష కేంద్రం యొక్క మ్యాప్ ఎంట్రన్స్ లో అటికించాలని, ఈ రూం ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చుని అన్నారు. ప్రశ్న పత్రాలు సమయానికి పరీక్ష కేంద్రం లోకి చేరుకునే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతీ కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆయన కళ్ళు.. ఇద్దరికి వెలుగులు..

- **మరణించిన చూపు సజీవం**
- **నేత్రదానం చేసిన కలవచర్ల నివాసి కురుమల్ల భూమయ్య**
- **సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మరణించిన ఆయన చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించి, ఈ లోకాన్ని ఆ కళ్ళు చూస్తూనే ఉనాన్నయి. రామగిరి మండలం కల్వచర్ల గ్రామా నికి చెందిన కురుమల్ల భూమయ్య(52) అనే నిరుపేద కూలి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. భూమయ్య నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి చూపును ప్రసాదించినట్లు అవుతుందని, మృతుని కుటుంబ సభ్యులకు రామగిరి మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అవగాహన కల్పించగా, మృతుని భార్య లక్ష్మీ, కుమారుడు, కోడలు కుమార్-సింధు, కూతురు, అల్లుడు స్వరూప-తిరుపతి, సోదరుడు రాజయ్య అంగీకారాన్ని తెలిపారు. దీంతో సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నూక రమేష్ ఆధ్వర్యంలో భూమయ్య నేత్రాలను ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఈ సంద`ర్భంగా నేత్ర దాత కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించిన మాజీ జెడ్పీటీసీ గంట వెంకట



రమణారెడ్డి తో పాటు స్పందించిన నేత్ర దాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మ చారి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, గౌరవ సలహాదారులు సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, ప్రతినిధులు చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, కవిత, ఆనంత రాములు, కమాన్ పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అభినందించారు. భూమయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# 23న మత్స్య సహకార సంఘం పాలకమండలి ఎన్నికలు

**- బి.రామ్మోహన్ ఎన్నికల అధికారి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రి. నెం. పి -52) యొక్క పాలకమండలి ఎన్నికలను మార్చి 23న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ సూచన మేరకు మార్చి 23 న రహస్య బ్యాలెట్ పద్ధతిన జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం లిమిటెడ్ యొక్క పాలకమండలి ఎన్నికలను నిర్వహించుటకు తనను ఎన్నికల అధికారిగా నియమించినట్లు జిల్లా సహకార అధికారి కార్యాలయ డిప్యూటీ రిజిస్టర్, ఆడిట్ అధికారి బి.రామ్మోహన్ తెలిపారు. మార్చి 23న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఈ ఎన్నికలో మొత్తం 11 జనరల్ క్యాటగిరి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి కూనారం రోడ్డులోనీ నందన గార్డెన్ లో మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారు వెయ్యి రూపాయలు, వెనకబడిన తరగతుల వారు రెండు వేలు జనరల్ క్యాటగిరీ వాళ్ళు 4 వేల రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుంద న్నారు. అదే రోజు మధ్యాహ్నం 1-30 నుండి 3-00 వరకు నామినేషన్లు పరిశీలించి అర్హమైన నామినేషన్ ల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ లు ఉపసంహరణ చేసుకోవచ్చని, నామినేషన్లు ఉపసంహరణ అనంతరం అర్హమైన తుది జాబితా, ఎన్నికల చిహ్నాలు ప్రకటించ నున్నట్లు తెలిపారు. మొత్తం స్థానాలకు మించి అర్హమైన నామినేషన్లు దాఖలు కానీ సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లు మార్చి 19న ప్రకటించడం జరుగుతుందని, పోటీ ఉన్నప్పుడు మార్చి 23న నందన గార్డెన్ లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి, మధ్యాహ్నం 3 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ సమేత షిరిడి సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవంను పురస్కరించుకుని గణపతి అభిషేకం, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలతో షిరిడి సాయి నాథుని అభిషేకించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ కన్నూరి శ్రీశైలం, మాజీ సర్పంచ్, వివిఎస్ చైర్మన్, ప్రణీత ఇండస్ట్రీస్ యజమాని బుద్ధర్తి బుచ్చన్న పటేల్, మంథని మున్సిపల్ కౌన్సిలర్స్ గుండా విజయలక్ష్మి పాపారావు, కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, మాజీ సర్పంచ్ దేవుని రజిత శ్రీనివాస్, దాడి మల్లయ్య పటేల్, డాక్టర్ రమేష్ ఆచారి, చంద్రశేఖర్ రెడ్డి, హారిక, కన్నూరి మల్లయ్య, మానస, తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి....

**-శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఓటు హక్కు పై ప్రజలలో అవ గాహన కల్పించడం కోసం విద్యార్థులకు తగిన సలహాలు, సూ చనలు అందించాలని శాత వాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్ అన్నారు. గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంను 5వ రోజు మారేడుగొండలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం,మతం,ప్రాంతం భేదం లేకుండా ఓటు వేయాలని సూచించారు.మన భవిష్యత్తు మనం ఎన్నుకొన్న నాయకుని చేతుల్లో ఉంటుంది కాబట్టి సరియైన నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయత్రీ విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డబ్బుకు, మద్యానికి ఓటరు లొంగిపోకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంటుందని కాబట్టి విద్యార్థులు తమ ఓటు హక్కును సరియైన విధంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం విద్యార్థులు గ్రామంలో ప్రజలకు ఓటు పై అవగాహన కలిగేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ ఏ సమద్ అధ్యాపకులు సదానందం, ఆమని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోవా లని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణం లో ఏర్పాటుచేసిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కంటి పరీక్ష కేంద్రన్ని శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ భింగి మహేష్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు ఉచితంగా కంటి పరీక్షలు అందించడం వేములవాడ పట్టణ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగంగా పడుతుందని వారన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అన్నారం శ్రీనివాస్ , సుమన్, సంద్రగిరి శ్రీనివాస్ , గూడూరి మధు,చిలుక రమేష్,కనికరపు రాకేష్, కోలకని రాజు , నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు ,స్టాఫ్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్

**సూర్య వేములవాడ**

వేములవాడ కోర్టులో అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలకు శుక్రవారం ఎన్నికల అధికారి కె.విద్యాసాగర్ రావు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల అధికారిగా కె.విద్యాసాగర్ రావు ను నియమిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంటరాజు, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ వేములవాడ న్యాయవాదుల ఎన్నికలు నిర్వహించడానికి నామినేషన్లు ఈనెల 18 నుండి 20 వరకు స్వీకరిస్తున్నట్లు, పరిశీలన 21, విత్ డ్రా, అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ 22వ తేదీన, పోలింగ్, కౌంటింగ్ 28న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు న్యాయవాదులు ఆయా పదవులకు సంబంధించిన దరఖాస్తు రుసుము వివరాలను బార్ అసోసియేషన్ నోటీసు బోర్డులో అంటించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు రుసుము చెల్లించి ఎన్నికల్లో పోటీ చేయు న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.